తిరుపతి - చిత్తూరు

తెలుగు జాతీయ దినపత్రిక

వార్త

# టిడిపితోనే మహిళ అభివృద్ధి...మహిళలే పార్టీకి వెన్నుముక

**- సిఎం చంద్రబాబునాయుడు ద్వారానే మహిళలకు తగిన ప్రాధాన్యత : ఎమ్మెల్యే పాశిం**



గూడూరు, ఆగస్టు 15 ప్రభాతవార్త: సీఎం చంద్రబాబునాయుడు ద్వారానే రాష్ట్రంలో మహిళలకు తగిన ప్రాధాన్యత లభిస్తుందని ఎమ్మెల్యే పాశిం సునీల్ కుమార్ అన్నారు. శుక్రవారం స్థానిక ఆర్టీసీ బస్టాండలో స్త్రీశక్తి పథకం ద్వారా మహిళలకు ఉచితబస్సు ప్రయాణం పథకాన్ని ప్రారంభించారు. గూడూరు నుంచి కోటకి వెళ్లే బస్సులో ప్రయాణిస్తూ మహిళకు ఉచిత టికెట్లును ఎమ్మెల్యే అందించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ టీడీపీ ఆవిర్భావం నుంచి మహిళలకు పెద్దపీట వేస్తుందన్నారు. స్వర్గీయ ఎన్టీఆర్ ఆశయాలను సీఎం చంద్రబాబు అమలుపరుస్తూ మహిళ అభివృద్ధికి ఎన్నో సంక్షేమ పథకాలను అమలు పరుస్తున్నారన్నారు. పొదుపు గ్రూపులను ఏర్పాటు చేసి మహిళల ఆర్థికాభివృద్ధికి సహకారం అందించారన్నారు. ఈ ఎన్నికలలో సూపర్ సిక్స్ పథకాలు అమలు చేస్తామని హామీ ఇవ్వడం జరిగిందన్నారు. ఇప్పటికే ఏడాదిలో 6 పథకాలలో 5 పథకాలను అమలు పరచడం జరిగిందన్నారు. వీటిల్లో ప్రధానంగా తల్లికివందనం, దీపంపథకం, మహిళలకు ఉచిత బస్సు ప్రయాణం వంటి సంక్షేమ పథకాల్లో మహిళలకే ప్రాధాన్యత కల్పించారన్నారు. స్త్రీశక్తి పథకం ద్వారా మహిళలు రాష్ట్రంలో ఎక్కడికైనా ఉచిత బస్సు ప్రయాణం సాగిం చవచ్చునన్నారు. ఈ కార్యక్రమంలో డీఎస్పీ గీతాకుమారి, మున్సిపల్ కమిషనర్ వెంకటేశ్వర్లు, ఆర్టీసీ డీఎం వెంకటరమణ పెంచలయ్య నెల్లబల్లి భాస్కరరెడ్డి, గణపతికిషోర్ నాయుడు ఆరికట్ల మస్తాన్ నాయుడు, వెం కటేశ్వర్లురాజు, అబ్దుల్రహీం, బిల్లు చెంచురామయ్య, నల్లపరెడ్డి వినోద్ కుమార్ రెడ్డి, అల్లూరు కరుణాకర్ రెడ్డి, పట్టాభిరామిరెడ్డి, రామచంద్రారెడ్డి దువ్వూరు రాజశేఖర్ రెడ్డి మట్టం శ్రావణి రెడ్డి గుండాల భారతి శ్రీదేవి తదితరులు పాల్గొన్నారు.

# సమగ్ర అభివృద్ధి లక్ష్యంగా... అడుగులు

**- పేదరికం నిర్మూలించడానికి పక్కాగా పథకాలు అమలు - నేటి నుండి మహిళలకు ఉచిత బస్సు ప్రయాణ పథకం - అన్నదాత సుఖీభవ పథకం కింద 2.05 లక్షల రైతు కుటుంబాలకు రూ.103 కోట్లు పంపిణీ - తల్లికి వందనం కింద 2.23 లక్షల మంది విద్యార్థుల తల్లుల ఖాతాలో రూ.335 కోట్లు జమ - 2.69 లక్షల లబ్దిదారులకు రూ.556 కోట్లు ఎన్టీఆర్ భరోసా పెన్షన్లు పంపిణీ - దీపం-2 పథకం ద్వారా 3.34 లక్షల మంది గ్యాస్ వినియోగదారుల ఖాతాల్లో రూ.28.56 కోట్లు జమ - స్వాతంత్ర్య దినోత్సవ వేడుకల్లో జిల్లా ప్రజలను ఉద్దేశించి రాష్ట్ర ఆరోగ్య, కుటుంబ సంక్షేమ, వైద్య విద్యశాఖ మంత్రి సత్యకుమార్ యాదవ్**



జాతీయ జెండాను ఆవిష్కరిస్తున్న రాష్ట్ర ఆరోగ్య, వైద్యవిద్య, కుటుంబ సంక్షేమ శాఖ మంత్రి సత్యప్రసాద్ యాదవ్



పోలీసుల నుండి గౌరవ వందనం స్వీకరిస్తున్న మంత్రి

చిత్తూరు, ఆగస్టు 15 ప్రభాతవార్త: చిత్తూరు జిల్లా సమగ్ర అభివృద్ధి చేయడమే లక్ష్యంగా రాష్ట్ర ప్రభుత్వం పలు పథకాలకు శ్రీకారం చుట్టి అమలు చేస్తోందని, అర్హులైన లబ్దిదారులు ప్రభుత్వ పథకాలను సద్వినియోగం చేసుకుని జిల్లాను అభివృద్ధి పథంలోకి తీసుకెళ్ళాలని రాష్ట్ర ఆరోగ్య, కుటుంబ సంక్షేమ, వైద్యవిద్యశాఖ మంత్రి సత్యకుమార్ యాదవ్ పిలుపునిచ్చారు. 79వ స్వాతంత్ర్య దినోత్స వేడుకలు పురస్కరించుకుని చిత్తూరు జిల్లా పోలీసు శిక్షణా మైదానంలో శుక్రవారం రాష్ట్ర ఆరోగ్య, కుటుంబ సంక్షేమ, వైద్య విద్యశాఖ మంత్రి సత్యకుమార్ యాదవ్ పోలీసు వందనం స్వీకరించి జాతీయ పతాకంను ఎగురవేశారు. ఈ కార్యక్రమంలో కలెక్టర్ సుమిత్కుమార్, ఎస్పీ మణికంఠ చందోలు, ఎంపీ దగ్గుమళ్ళ ప్రసాదరావు, జాయింట్ కలెక్టర్ జి.విద్యాధరి, ప్రభుత్వ విప్, జిడినెల్లూరు ఎమ్మెల్యే డాక్టర్ విఎం థామస్, చిత్తూరు ఎమ్మెల్యే గురజాల జగన్మోహన్నాయుడు, చుడా ఛైర్పర్సన్ కఠారి హేమలత, మేయర్ అముద, కడా పిడి వికాస్ మర్మత్, అసిస్టెంట్ కలెక్టర్ నరేంద్ర పడాల్, జిల్లా రెవెన్యూ అధికారి మోహన్కుమార్, చిత్తూరు అర్డీఓ శ్రీనివాసులు, కుప్పం అర్డీఓ శ్రీనివాసరాజు తదితరులు హాజరయ్యారు. ఈ సందర్భంగా మంత్రి సత్యకుమార్ యాదవ్ జిల్లా ప్రజలను ఉద్దేశించి మాట్లాడుతూ వివిధ ప్రభుత్వ శాఖల ద్వారా సాధించిన ప్రగతిని వివరించారు. ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడు ఎన్నికల్లో ఇచ్చిన హామీ మేరకు స్త్రీ శక్తి పథకం ద్వారా మహిళలకు రాష్ట్ర వ్యాప్తంగా శుక్రవారం నుండి ఉచిత బస్సు సౌకర్యం కార్యక్రమానికి శ్రీకారం చుడ్తున్నామన్నారు. మహిళలు, ఆడపిల్లలు, ట్రాన్స్జెండర్లు ఈ పథకం ద్వారా పల్లె వెలుగు, అల్ట్రా పల్లెవెలుగు, సిటీ ఆర్డినరీ, మెట్రో ఎక్స్ప్రెస్, ఎక్స్ప్రెస్ వంటి ఐదు అర్టీసీ బస్సుల్లో ఉచితంగా ప్రయాణించ వచ్చునన్నారు. అలాగే జిల్లాలో తల్లికి వందనం పథకం కింద 2,23, 201 విద్యార్థులకు సంబంధించి రూ.335 కోట్లను తల్లుల బ్యాంకు ఖాతాల్లో జమ చేశామన్నారు. డొక్కా సీతమ్మ మధ్యాహ్న భోజనం పథకం కింద జిల్లాలోని 2,525 పాఠశాలల్లో వున్న 1,31,754 మంది విద్యార్థులకు నాణ్యమైన పౌష్టికాహారంతో కూడిన మధ్యాహ్న భోజన పథకం అందిస్తున్నామన్నారు. దీపం-2 పథకం కింద ఈ ఆర్థిక సంవత్సరం 2025 ఏప్రిల్ నుండి జులై వరకు 3,34,795 మంది ఎల్పిజి వినియోగదారుల బ్యాంకు ఖాతాల్లో రూ.28.56 కోట్లు జమ చేయడం జరిగిందన్నారు. పల్లె పండుగ కార్యక్రమం ద్వారా ఇప్పటి వరకు రూ.85 కోట్లతో పనులు ప్రారంభించి 1,454 రోడ్ల నిర్మాణాలు పూర్తి చేయగా, మరో రూ.19 కోట్లతో 33 బిటి రోడ్ల పనులు ప్రారంభించి శరవేగంగా చేపడుతున్నట్లు వివరించారు. జిల్లా ఇళ్ళ నిర్మాణాల్లో రాష్ట్ర స్థాయిలో రికార్డు సాధించిందని, జిల్లాలో 1,030 కోట్ల రూపాయలు ఖర్చు చేసి 52,735 ఇళ్ళ నిర్మాణాలను పూర్తి చేయడం జరిగిందన్నారు. అలాగే ఈ ఆర్థిక సంవత్సరం ఇప్పటి వరకు ఎన్టీఆర్ భరోసా పథకం కింద 2,69,805 మంది లబ్దిదారులకు రూ.556 కోట్ల సామాజిక పెన్షన్ను అందించడం జరిగిందన్నారు. కుప్పంలో జులై 23న పైలట్ ప్రాజెక్టుగా డిజిటల్ నెర్వ్ సెంటర్ను సిఎం నారా చంద్రబాబునాయుడు ప్రారంభించారని, గేట్స్ ఫౌండేషన్ సహకారంతో కుప్పంలో ప్రారంభించిన ఈ సెంటర్ ద్వారా కుప్పం పరిసరాల్లోని 13 వైద్య ఆరోగ్య కేంద్రాలను అనుసంధానం చేయడం జరిగిందన్నారు. అలాగే రైతు సంక్షేమంలో భాగంగా అన్నదాత సుఖీభవ కార్యక్రమం కింద 2,05,753 రైతు కుటుంబాలకు 103 కోట్ల రూపాయలు, పిఎం కిసాన్ యోజన కింద 1,76,441 మంది రైతు కుటుంబాలకు 35 కోట్ల రూపాయలు జమ చేశామన్నారు. జిల్లాలో సాంఘీక సంక్షేమ శాఖ పరిధిలో 41 ప్రీ మెట్రిక్ పాఠశాలల వసతి గృహాల్లో 2,736 మంది విద్యార్థులు, 16 కళాశాల వసతి గృహాల్లో 1,196 మంది విద్యార్థులకు వసతి కల్పిస్తున్నామన్నారు. అలాగే బీసీ కార్పొరేషన్ ద్వారా 3,112 మంది లబ్దిదారులకు 28.50 కోట్ల రూపాయల సబ్సిడీ, 40.62 కోట్ల రూపాయల రుణం మొత్తం కలిపి 69 కోట్ల రూపాయలు మంజూరు చేయడం జరిగిందన్నారు. అలాగే జిల్లాలో డాక్టర్ ఎన్టీఆర్ వైద్య సేవ పథకం కింద ఏప్రిల్ 2025 నుండి ఇప్పటి వరకు 47 వేల మందికి 91 కోట్ల రూపాయలు, అలాగే ఆరోగ్య ఆసరా ద్వారా 15,711 మందికి రూ.7.80 కోట్లు ఖర్చు చేయడం జరిగిందన్నారు. జిల్లాలో త్వరలో డిఎస్సీ ద్వారా 1,473 ఉపాధ్యాయ పోస్టులను భర్తీకి చర్యలు తీసుకుంటున్నామన్నారు. అలాగే ఈజ్ ఆఫ్ డూయింగ్ బిజినెస్ ద్వారా జిల్లాలో పరిశ్రమలు స్థాపించడానికి సంబంధించి 2025 ఏప్రిల్ నుండి ఇప్పటి వరకు 932 దరఖాస్తులకు లైసెన్స్లు మంజూరు చేశామన్నారు. అలాగే ప్రధానమంత్రి సూర్య ఘర్ ముఫ్త్ బిజిలీ యోజన కార్యక్రమంను రాష్ట్రంలో మొదట కుప్పం మండలం నడుమూరులో 98 ఇళ్ళకు గాను 190 కిలోవాట్ ఆన్ గ్రిడ్ సోలార్ రూఫ్ టాప్ నెట్ మీటరింగ్ సిస్టంను సిఎం నారా చంద్రబాబునాయుడు చేతుల మీదుగా ఈ ఏడాది జులైలో ప్రారంభించుకోవడం జరిగిందన్నారు. అలాగే జిల్లాలో నేరాలను అడ్డుకట్ట వేయడానికి జిల్లా వ్యాప్తంగా 3 వేల సిసి కెమెరాలను అమర్చడం జరిగిందన్నారు.

## ఘనంగా స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలు



జాతీయ జెండా ఎగురవేస్తున్న ఎమ్మెల్యే నెలవల

సూళ్లూరుపేట, ఆగస్టు 15 ప్రభాతవార్త: 79వ స్వాతంత్ర్యవ వేడుకలను శుక్రవారం ఘనంగా నిర్వహించారు. ప్రభుత్వ, ప్రైవేటు విద్యాసంస్థలు, కార్యాలయాల్లో జాతీయ జెండాను ఎగురవేశారు. మున్సిపల్ కార్యాలయంలో ఎమ్మెల్యే నెలవల విజయశ్రీ జాతీయ జెండాను ఎగురవేశారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ త్యాగ ధనుల పుణ్యఫలం ప్రస్తుత స్వాతంత్ర్యమని చెప్పారు. ఎందరో మహానుభావులు స్వాతంత్ర్యం కోసం పోరాడారని, వారిని స్ఫూర్తిగా తీసుకుని మనం పనిచేయాలని సూచించారు. తహశీల్దార్ కార్యాలయంలో తహశీల్దార్ గోపీనాథ్రెడ్డి, ఎంపిడిఓ కార్యాలయంలో మండల ఉపాధ్యక్షురాలు మంజుల, స్థానిక పోలీసుస్టేషన్లో సిఐ మురళీకృష్ణ, షార్ రిటైర్డ్ ఎంప్లాయిస్ యూనియన్ ఆధ్వర్యంలో స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలు జరిగాయి. ఈ కార్యక్రమాల్లో మున్సిపల్ ఛైర్పర్సన్ దబ్బల శ్రీమంత్రెడ్డి, కమిషనర్ కె.చిన్నయ్య, టిడిపి నేతలు తిరుమూరు సుధాకర్రెడ్డి, ఆకుతోట రమేష్, ఎజి కిషోర్, దంతాల రవి, చెన్నం శ్రీనివాసులు, సేట్ రాజా, పర్వతరెడ్డి చంద్రారెడ్డి, ఆలీభాయ్, తిరుమల రావు తదితరులు పాల్గొన్నారు. కాగా, సూళ్లూరుపేట ఆర్డీఓ కార్యాలయంలో జాతీయ జెండాను ఎగురవేసే కార్యక్రమానికి ఎమ్మెల్యేని ఆహ్వానించకపోవడంపై సర్వత్రా విమర్శలు వ్యక్తమయ్యాయి.

## గూడూరులో 79వ పంద్రాగస్టు వేడుకలు




గూడూరు, ఆగస్టు 15 ప్రభాతవార్త: పట్టణంలోని అల్లూరు ఆదిశేషారెడ్డి ప్రభుత్వ స్టేడియంలో 79వ స్వాతంత్ర దినోత్సవ వేడుకలు ఘనంగా నిర్వహించారు. ముఖ్యఅతిథిగా హాజరైన ఎమ్మెల్యే పాశిం సునీల్ కుమార్ జాతీయ జెండాను ఆవిష్కరించారు. ఎమ్మెల్యే, సబ్ కలెక్టర్, డి.ఎస్.పి బెలూన్లను వదిలారు. మహనీయులను స్మరించుకోవడం ప్రతి ఒక్కరి బాధ్యత అని మన దేశంపై యుద్ధానికి వచ్చిన పాకిస్తాన్ ను తరిమికొట్టిన ఘనత ప్రధానమంత్రి నరేంద్ర మోడీది అని అన్నారు. ఈ కార్యక్రమంలో డిఎస్పీ గీతా కుమారి, మున్సిపల్ కమిషనర్ వెంకటేశ్వర్లు, నాయకులు మస్తాన్ నాయుడు, రహీం, వైయస్సార్, పెంచలయ్య, సురేంద్ర, కంటి రామ్మోహన్ రావు, వెంకటేశ్వర రాజు, కరుణాకర్రెడ్డి, పలు శాఖల అధికారులు, ప్రజలు, విద్యార్థినీ, విద్యార్థులు పాల్గొన్నారు. అదేవిధంగా గూడూరు పట్టణంలోని సబ్ కలెక్టర్ కార్యాలయంలో సబ్ కలెక్టర్ రాఘవేంద్ర మీనా స్వతంత్ర దినోత్సవం సందర్భంగా జాతీయ జెండా ను ఎగురవేశారు. పురపాలక కార్యాలయంలో పురపాలక కమీషనర్ వెంకటేశ్వర్లు జాతీయ జెండాను ఎగురవేశారు. అదేవిధంగా గూడూరు సబ్ డివిజనల్ పోలీస్ కార్యాలయంలో డి.ఎస్పీ గీతా కుమారి చేతుల మీదుగా జాతీయ జెండాను ఎగురవేశారు. కోర్టు ప్రాంగణంలో 79వ స్వతంత్ర దినోత్సవం సందర్భంగా 7వ అదనపు జిల్లా జడ్జి నాగపవన్ చేతులమీదుగా జాతీయ జెండాను ఎగురవేశారు.

## భక్తులకు మరింత సౌకర్యవంతంగా శ్రీవారి దర్శనం

**-స్వాతంత్ర్యదినోత్సవాన టిటిడి ఛైర్మన్ నాయుడు, ఈఓశ్యామలరావు**



తిరుపతి,ఆగస్టు 15ప్రభాతవార్త: తిరుమలకు విచ్చేస్తున్న భక్తులకు మరింత సౌకర్యవంతంగా శ్రీవారి దర్శనం కల్పించేందుకు చూస్తున్నామని టిటిడి ఛైర్మన్ బిఆర్నాయుడు తెలిపారు. ఇందు కోసం కృషిచేస్తున్న అధికారులు, ఉద్యోగులకు అభినందనలు తెలిపారు. శ్రీవేంకటేశ్వరస్వామి యావత్ ప్రపంచానికి శాంతి సౌఖ్యాలు ప్రసాదిం చాలని ప్రార్థించానన్నారు. 79వ స్వాతంత్ర్య దినోత్సవం సందర్భంగా శుక్రవారం టిటిడి పరిపాలన భవనం ప్రాంగణంలో టిటిడి ఈఓ శ్యామల రావుతో కలసి ఛైర్మన్ బిఆర్నాయుడు త్రివర్ణపతాకాన్ని ఎగురవేశారు. తిరుమలలో అన్నప్రసాదాల నాణ్యత, లడ్డూల నాణ్యత పెంచామన్నారు. ఏడాదిలో చేపట్టిన సంస్కరణలు వివరించారు. అనంతరం టిటిడి భద్రత సిబ్బంది నుండి గౌరవవందనం స్వీకరించారు. పలు సాంస్కృతిక కార్యక్రమాలు అలరించాయి. వివిధ విభాగాలకు చెందిన 41మంది అధికారులు, 278మంది ఉద్యోగులకు, ఎస్వీబిసిలో ఏడుగురికి ఐదుగ్రాముల శ్రీవారి వెండిడాలర్ ప్రశంసాపత్రం అందజేశారు.

## ఆర్థిక సంక్షోభం నుంచి అభివృద్ధి దిశగా... తుడా పరుగులు

**-తుడా ఆధ్వర్యంలో 10 లక్షల మొక్కలు ఉచితంగా పంపిణీ**
**-తుడా ఛైర్మన్ డాలర్స్ దివాకర్ రెడ్డి**



తుడా కార్యాలయంలో జాతీయ జెండాను ఆవిష్కరిస్తున్న ఛైర్మన్ దివాకర్రెడ్డి, అధికారులు

తిరుపతి కార్పొరేషన్, ఆగస్టు 15 ప్రభాతవార్త: తిరుపతి పట్టణ అభివృద్ధి సంస్థ కార్యాలయంలో శుక్రవారం 79వ స్వతంత్ర దినోత్సవ వేడుకలు అత్యంత వైభవంగా జరిగాయి. ఈ వేడుకలకు తుడా ఛైర్మన్ డాలర్స్ దివాకర్రెడ్డి ముఖ్యఅతిథిగా హాజరై తుడ వైస్ ఛైర్మన్ శుభం బాన్సల్తో కలసి మహాత్మా గాంధీ చిత్రపటానికి పుష్పాంజలి ఘటించి జాతీయ జెండాను ఎగరవేసి వందనం చేశారు. ఈ సందర్భంగా తుడా ఛైర్మన్ మాట్లాడుతూ దేశ స్వాతంత్రం కోసం పోరాటం సాగించి అసువులు బాసిన ఎందరో త్యాగమూర్తులు వారి ప్రాణాలను అంకితం చేసి భారత జాతిని బ్రిటీష్ వారి బానిస సంకెళ్ల నుంచి విముక్తి కల్పించిన రోజును మనం గుర్తుంచుకోవాలని కోరారు. సమ సమాజ స్థాపనలో భాగంగా మన ప్రధాని నరేంద్ర మోడీగారు విజన్ భారత్ 2047 కార్యక్రమాన్ని ప్రవేశపెట్టారని భారతదేశం 100 వ స్వతంత్ర దినోత్సవం నాటికి పూర్తిగా అన్ని రంగాలలో అభివృద్ధి సాధించడం దీని ముఖ్య ఉద్దేశం అన్నారు. ప్రధానంగా దారిద్రరేఖ కు దిగువన వున్నా కుటుంబాలు, యువత, మహిళలు, రైతులు ఈ నాలుగు రంగాల వారు అనే రంగాలలో అభివృద్ధి సాధించి పేదరికన్ని పారదోలడమే లక్ష్యంతో ముందుకు వెళుతున్నామని మీకు మనవి చేసుకుంటున్నాము. అందులో భాగంగానే మన రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు, మరియు యువ నాయకులు రాష్ట్ర మంత్రి నారా లోకేష్ బాబు గారు పేదరిక నిర్మూలనక, విద్య, వైద్య, పారిశ్రామిక మరియు వ్యవసాయ రంగాలకు పెద్దపీట వేసి రాష్ట్రాన్ని పేదరికం లేని స్వర్ణాంధ్రప్రదేశ్గా చేయడానికి అహర్నిశలు శ్రమిస్తున్నారన్నారు. మురుగునీటి పారుదల వ్యవస్థను మెరుగుపరచడం, రహదారుల మరమ్మతులు మరియు నిర్మాణం చేపట్టడం, తాగునీటి సరఫరాను మెరుగుపరచడం చేస్తున్నామన్నారు. తుడా చరిత్రలో మొదటిసారిగా తుడా పరిధిలోని పంచాయతీ సెక్రటరీలకు లేఅవుట్లు మరియు భవన నిర్మాణాలకు సంబంధించిన రూల్స్ గురించి శిక్షణ ఇవ్వడం జరిగిందని చెప్పారు. ఏ దే విత్ తుడా ఛైర్మన్ కార్యక్రమాన్ని ప్రతి నియోజకవర్గంలో సంబంధిత శాసనసభ్యులతో కలిసి తొలిసారి శ్రీకాళహస్తి నియోజకవర్గంలో అభివృద్ధి కార్యక్రమాలు ప్రారంభించడం జరిగిందని పేర్కొన్నారు. తుడా పరిధిలోని అన్ని గ్రామాలలో మొక్కలు పెంపకాన్ని ప్రోత్సహించ డానికి తుడా 10 లక్షల మొక్కలను ఉచితంగా పంపిణీ చేస్తుందని తెలియజేశారు. ఇలాంటి అభివృద్ధి కార్యక్రమాలు చేపట్టి తుడా సంస్థకు పూర్వైభావాన్ని తీసుకొచ్చే దిశగా సంస్థలోని అధికారులు అందరూ కష్టపడి పనిచేసే సంస్థను మరియు రాష్ట్రాన్ని అభివృద్ధి పథంలో నడిపించాల్సిందిగా కోరుకుంటున్నాను. ఈ కార్యక్రమంలో తుడా అధికారులు, ఉద్యోగులు పాల్గొన్నారు.

## ఉత్తమసేవలకు వెండి డాలర్లు ప్రదానం



తిరుమల,ఆగస్ట్ 15ప్రభాతవార్తప్రతినిధి: శ్రీవేంకటేశ్వరస్వామి సన్నిధిలో పలు రకాలుగా భక్తులకు సేవలందిస్తున్న వివిధ హోదాల్లోని అధికారులు, విజిలెన్స్, ఉద్యోగులకు గుర్తింపుగా వెండి డాలర్లు,ప్రశంసాపత్రాలు అందజేశారు. టిటిడి ఛైర్మన్ బిఆర్నాయుడు, ఈఓ శ్యామలరావు, అదనపు ఈఓ చిరుమామిళ్ళ వెంకయ్యచౌదరి ఐదుగ్రాముల వెండి డాలర్ అందజేశారు. వీరిలో విజిలెన్స్ విఎస్ఓ ఎన్టీవిరామ్కుమార్, శ్రీవారి ఆలయ ఏవిఎస్ఓ రాజశేఖర్, ఏవిఎస్ఓ శ్రీనివాసరావు, ఛైర్మన్ పిఎస్ ప్రసన్నకుమార్, అదనపు ఇఒ కార్యాలయ సిబ్బంది టి.వెంకటకుమార్, ఉదయకుమార్, ఆలఒ ఏఈఓ మోహన్రాజు, పోటు ఏఈఓ మునిరత్నం, విష్ణునివాసం జూనియర్ అసిస్టెంట్ రమణారెడ్డిలు ఉన్నారు.

## ఇచ్చిన మాట నిలబెట్టుకున్నాం : ఎమ్మెల్యే భానుప్రకాశ్




మహిళలకు ఉచిత బస్సు సౌకర్యాన్ని ప్రారంభిస్తున్న దృశ్యం

పుత్తూరు, ఆగస్టు 15 ప్రభాతవార్త : ఎన్నికల్లో మహిళలకు ఆర్టీసి బస్సుల్లో ఉచిత ప్రయాణ సౌకర్యం ప్రారంభిస్తామని ఇచ్చిన హామీని నిలబెట్టుకున్నామని ఎమ్మెల్యే గాలి భానుప్రకాశ్ అన్నారు. రాష్ట్ర ప్రభుత్వం స్త్రీ శక్తి పథకం కింద శుక్రవారం నుంచి మహిళలకు కల్పిస్తున్న ఉచిత ఆర్టీసి బస్సు ప్రయాణాన్ని ఆయన స్థానిక ఆర్టీసి డిపోలో ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఈ పథకం కింద రాష్ట్ర ప్రభుత్వం ఏడాదికి రూ. 1942 కోట్లను ఖర్చు పెడుతోందని తెలిపారు. స్త్రీ శక్తి పేరిట మహిళలకఉ ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు ఉచిత ప్రయాణాన్ని కానుకగా ఇచ్చారన్నారు. దీని వల్ల మహిళలు, బాలికలు, ట్రాన్స్జెండర్లు రాష్ట్రంలో ఎక్కడికైనా ఆర్టీసి బస్సుల్లో ఉచితంగా ప్రయాణం చేయవచ్చని తెలిపారు. మహిళలకు ఉచిత ప్రయాణ సౌకర్యాన్ని కల్పించిన ముఖ్యమంత్రికి నగరి నియోజక వర్గం ప్రజల తరపున కృతజ్ఞతలు తెలిపారు. వన్నెకుల క్షత్రియ కార్పొరేషన్ రాష్ట్ర డైరక్టర్ సిహెచ్.షణ్ముగరెడ్డి నాయకులు పాల్గొన్నారు.

## స్త్రీశక్తి పథకాన్ని మహిళలు సద్వినియోగం చేసుకోవాలి

**-రాష్ట్ర మంత్రి సత్యకుమార్ యాదవ్**



కాణిపాకం, ఆగస్టు 15 ప్రభాతవార్త: ఎన్నికల మ్యానిపెస్టోలో ఇచ్చిన హామీ మేరకు రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా అమలు చేస్తున్న స్త్రీశక్తి పథకాన్ని మహిళలు సద్వినియోగం చేసుకోవాలని రాష్ట్ర వైద్య ఆరోగ్యశాఖ మంత్రి సత్యకుమార్ యాదవ్ అన్నారు. మహిళలకు ఉచిత ప్రయాణ సౌకర్యాన్ని కల్పించేందుకు ప్రభుత్వం అమలు చేస్తున్న స్త్రీశక్తి పథకాన్ని అగరంపల్లెలో శుక్రవారం మంత్రి సత్యకుమార్ యాదవ్ ప్రారంభించారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ కూటమి ప్రభుత్వం ఎన్నికల హామీల్లో భాగంగా మహిళలకు ఆర్టీసీ బస్సుల్లో ఉచిత ప్రయాణం చేసేందుకు స్త్రీశక్తి పథకాన్ని ప్రారంభిస్తున్నట్లు తెలిపారు. ఈమేరకు రాష్ట్రంలో 2.6 కోట్ల మంది మహిళలు, ఆడపిల్లలు, ట్రాన్స్జెండర్లకు ఐదు రకాల ఆర్టీసీ బస్సు సర్వీసుల్లో ఉచిత ప్రయాణ సౌకర్యాన్ని కల్పిస్తున్నట్లు తెలిపారు. ఈసందర్భంగా కాణిపాకం నుండి ఐరాల, కాణిపాకం నుండి చిత్తూరు వరకు ఉచిత బస్సు సర్వీసులను మంత్రి సత్యకుమార్ యాదవ్ జెండా ఊపి ప్రారంభించడగా, స్థానిక ఎమ్మెల్యే కలికిరి మురళీమోహన్ రిబ్బన్ కత్తిరించి ప్రారంభోత్సవం చేశారు. ఈకార్యక్రమంలో జిల్లా కలెక్టర్ సుమిత్కుమార్, చిత్తూరు ఎంపీ దగ్గుమళ్ళ ప్రసాద్రావు, చిత్తూరు ఎమ్మెల్యే గురుజాల జగన్మోహన్, జిల్లా టీడీపీ అధ్యక్షుడు సీఆర్ రాజన్, ప్రధాన కార్యదర్శి కోదండయాదవ్, చుడా ఛైర్మన్ కఠారి హేమలత, మాజీ ఎమ్మెల్యే మనోహర్, ఎమ్మెల్సీ దొరబాబు, చిత్తూరు మేయర్ అముద, కాణిపాకం ఆలయ మాజీ ఛైర్మన్ మణినాయుడు, బిజెపీ జిల్లా ప్రధాన కార్యదర్శి అట్లూరి శ్రీనివాసులు, పూతలపట్టు నియోజకవర్గ పోల్ మేనేజ్మెంట్ కోఆర్డినేటర్ గిరిధర్ బాబు, మండల టీడీపీ అధ్యక్షుడు హరిబాబునాయుడు, జడ్పీటీసీ సుచిత్ర, స్థానిక నాయకులు మధుసూధన్రావు, పూర్ణచంద్రరావులతో పాటు పలువురు కూటమి నాయకులు, ఆర్టీసీ అధికారులు, ప్రజా ప్రతినిధులు పాల్గొన్నారు.

## పతాకావిష్కరణను అడ్డుకున్న టిడిపి !

**-వైసిపి నిరకుశత్వపు పోకడలనుతో టిడిపి**



చంద్రగిరి, ఆగస్టు 15 ప్రభాతవార్త: పంచాయతీ సర్పంచ్ హోదాలో స్వాతంత్ర్య దినోత్సవం రోజున జాతీయ పతాకావిష్కరణకు విచ్చేసిన రామిరెడ్డిపల్లి పంచాయతీ సర్పంచ్ కొటాల చంద్రశేఖర్ రెడ్డిని కూచివారిపల్లికి చెందిన టిడిపి నాయకుడు మురళి నాయుడు మరి కొందరు అడ్డుకున్న సంఘటన శుక్రవారం చోటుచేసుకున్నది. భారత రాజ్యాంగం కల్పించిన జాతీయ పతాకావిష్కరణ హక్కును అడ్డుకోవడం సర్వత్రా వివాదానికి, విమర్శలకు తావిచ్చింది. 2024 సార్వత్రిక ఎన్నికలు ముగిసిన వెంటనే రాష్ట్ర వ్యాప్తంగా జరిగిన అత్యంత నష్టపూరిత, హింసాత్మక అల్లర్లలో రామిరెడ్డి పల్లి పంచాయతీ, కూచివారిపల్లిలోని కొటాల చంద్రశేఖర్ రెడ్డి గృహ దహనం కేసు ఒకటిగా నిలిచింది. ఈ కేసులో ముద్దాయిలుగా కేసులు ఎదుర్కొంటున్న టిడిపి నాయకులు సైతం నేడు మనోవేదనకు గురవుతున్నారు. 2019-2024 మధ్యన వైసిపి సాగించిన నిరకుశత్వపు పాలనకు చరమగీతం పాడాలని ప్రజలు ఎంతో నమ్మకంతో కూటమి ప్రభుత్వాన్ని భారీ మెజారిటీతో గెలిపించారని టిడిపి పదేపదే చెతున్నది. ఎన్నికల్లో విజయం సాధించిన కూటమి ప్రభుత్వం వైసిపి నిరంకుశత్వపు అడుగు జాడల్లోనే నడుస్తున్నట్లు విమర్శలు వెల్లువెత్తుతున్నాయి. చారిత్రాత్మక చంద్రగిరిలో ఎంఎల్ఏ పులివర్తి నాని పార్టీలకతీతంగా అభివృద్ధే లక్ష్యంగా అందరినీ కలుపుకుపోతున్నప్పటికీ ఇటువంటి సంఘటనలు తెలుగుదేశం పార్టీకి చేటు తీసుకురావడంతో పాటు ప్రజల్లో విశ్వాసం సన్నగిల్లే ప్రమాదం లేకపోలేదనే అభిప్రాయం సర్వత్రా వ్యక్తమవుతున్నది. సర్పంచ్గా పతాకావిష్కరణ గావించి తనదారిన తాను వెళ్ళాల్సిన వ్యక్తిని అడ్డుకోవడం ద్వారా మరోసారి రామిరెడ్డిపల్లి "పంచాయతీ" పోలీస్ స్టేషన్కు చేరుకున్నది. అయితే కెసిఆర్ పోలీస్ స్టేషన్ స్పృహ కోల్పోవడంతో కుటుంబ సభ్యులు హుటాహుటిన ఆసుపత్రికి తరలించారు. మూడు దశాబ్దాల ఓటమి నుండి చంద్రగిరిలో ఇప్పుడిప్పుడే కోలుకుంటున్న తెలుగుదేశం పార్టీని ఇటువంటి చర్యలు మళ్ళీ అంపశయ్యను ఎక్కించక ముందే చికిత్స చేయాల్సిన బాధ్యత పార్టీ నాయకత్వంపై వుంది.

## వాడవాడలా జాతీయ జెండా రెపరెపలు



**పలమనేరు టౌన్, ఆగస్టు 15 ప్రభాతవార్త:** భారత జాతీయ 79వ స్వాతంత్ర్య దినోత్సవం పలమనేరులో శుక్రవారం ఘనంగా జరుకున్నారు. ప్రభుత్వ ఆసుపత్రి వద్ద ఎమ్మెల్యే అమరనాథరెడ్డి, ఆర్డీఓ కార్యాలయం వద్ద ఆర్డీఓ భవాని, మున్సిపల్ కార్యాలయం వద్ద కమీషనర్ రమణారెడ్డి జాతీయ జెండాలు ఎగురవేశారు. డిఎస్పీ కార్యాలయం వద్ద డిఎస్పీ ప్రభాకర్, పోలీస్‌స్టేషన్ వద్ద సిఐ ఎన్ రాజు, ఎస్ఐ లోకేష్, మండల పరిషత్ కార్యాలం వద్ద ఎంపిడిఓ, తహసీల్దార్ కార్యాలయం వద్ద తహసీల్దార్ ఇన్బనాదన్ ఆయా ప్రభుత్వ కార్యాలయాల వద్ద జెండాలు ఎగువేశారు.

***తహసీల్దార్‌కు ఉత్తమ సేవా పురస్కారం:*** పలమనేరు తహశీల్దార్ ఇన్బనాదన్‌కు ఉత్తమ సేవ పురస్కారం లభించింది. జిల్లా కలెక్టర్ కార్యాలయంలో రాష్ట్ర మంత్రి సత్యకుమార్‌యాదవ్ చేతుల మీదుగా తహసీల్దార్ ఈ పురస్కారం అందుకున్నారు.

## మహిళలకు ఉచిత బస్సు ప్రారంభించిన ఎమ్మెల్యే

**పలమనేరు టౌన్, ఆగస్టు 15 ప్రభాతవార్త:** ఉచిత బస్సు ప్రయాణం భాగంగా పలమనేరు ఆర్టీసీ డిపోలో ఎమ్మెల్యే అమరనాథరెడ్డి ఉచిత బస్సులను ప్రారంభించారు. కండక్టర్‌కు ఆధార్ కార్డు తగిన ఆధారాలు చూపి బస్సులో వెళ్ళవచ్చని సూచించారు.

## సూపర్ సిక్స్ అమలు ఘనత సిఎందే : కంచర్ల



కుప్పం, ఆగస్టు 15 ప్రభాతవార్త: ఎన్నికలకు ముందు ఇచ్చిన సూపర్ సిక్స్ హామీలను అమలు చేస్తున్న ఘనత సిఎం చంద్రబాబునాయుడుకే దక్కుతుందని ప్రభుత్వ విప్, కడ పిఎసి ఛైర్మన్ కంచర్ల శ్రీకాంత్ పేర్కొన్నారు. శుక్రవారం సాయంత్రం స్థానిక ఆర్టీసీ డిపోలో మహిళలకు ఆర్టీసీ ఉచిత బస్సు ప్రయాణ పథకం స్త్రీశక్తిని ఆయన లాంఛనంగా జెండా ఊపి ప్రారంభించారు.కార్యక్రమాల్లో టిటిడి బోర్డు సభ్యుడు వైద్యం శాంతారాం, మున్సిపల్ ఛైర్మన్ సెల్వరాజ్, రెస్కో ఛైర్మన్ ప్రతాప్, మున్సిపల్, మండల పార్టీ అధ్యక్షులు రాజ్‌కుమార్, ప్రేమ్‌కుమార్, ఆనందరెడ్డి, మున్సిపల్ మాజీ ఛైర్మన్ సుధీర్, రా ష్ట్ర కార్యదరి ్శ గోపీనాథ్, రెస్కో డైరెక్టర్లు అనసూయ, తులసినాథ్,ఎంఎంసి డైరెక్టర్ చంద్రకళ, కడ సభ్యులు రామచంద్ర, సుగుణమ్మ, వెంకీ, మాజీ ఎంపిపి వెంకటేష్, కౌన్సిలర్లు సోమశేఖర్, జిమ్‌దాము, జాకీర్, సురేష్, మాజీ ఎఎంసి ఛైర్మన్ సతే య్రంద్రశేఖర్,స్థానిక నేతలు పాల్గొన్నారు.

## ఘనంగా స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలు..



**కుప్పం, ఆగస్టు 15 ప్రభాతవార్త :** 79వ స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలను వాడవాడలా ఘనంగా జరుపుకున్నారు. కడ కార్యాలయం వద్ద ప్రభుత్వ విప్, కడ పిఎసి ఛైర్మన్ కంచర్ల శ్రీకాంత్, కడ పి.డి. వికాస్ మర్మత్ పతాకావిష్కరణ చేశారు. కార్యక్రమం లో ఆర్డీఓ శ్రీనివాసులు రాజు, కడ సభ్యులు రాజ్‌కుమార్, రామచంద్ర, సుగుణమ్మ, మండల టిడిపి అధ్యక్షుడు ప్రేమ్‌కుమార్, తహశీల్దార్ చిట్టిబాబు, వివిధ శాఖల అధికారులు పాల్గొన్నారు. ద్రవిడ విశ్వవిద్యాలయంలో ఉపకులపతి ఆచార్య ఎం. దొరస్వామి, రిజిస్ట్రార్ కిరణ్‌కుమార్ పతాకావిష్కరణ చేశారు. కుప్పం డిఎస్పీ కార్యాలయం వద్ద డిఎస్పీ పార్థసారథి, సర్కిల్ కార్యాలయాల వద్ద సిఐలు శంకరయ్య, మల్లేష్ యాదవ్, ఎక్సైజ్ కార్యాలయం వద్ద సిఐ నాగరాజ పతాకావిష్కరణ చేశారు. కుప్పం ఇంజనీరింగ్ కాలేజ్‌లో వైస్ ఛైర్మన్ సునీల్‌రాజ్ పతాకాన్ని ఆవిష్కరించారు. ఎమ్మెల్సీ క్యాంప్ కార్యాలయంలో ఎమ్మెల్సీ భరత్ పతాకావిష్క రణ చేశారు.

శాంతిపురం : మండలంలో శుక్రవారం 79వ స్వాత ంత్ర్య దినోత్సవ వేడుకలను ఘనంగా నిర్వహించారు. మండల సచివాలయం వద్ద జడ్పీటిసి శ్రీనివాసులు పతాకాన్ని ఆవిష్కరించారు. కార్యక్రమంలో ఎంపిడిఒ పిఆర్‌కుమార్, తహశీల్దార్ శివయ్య, నేతలు జనార్ధనరెడ్డి, ఉదయ్‌కుమార్, పిఏసిఎస్ ఛైర్మన్ గోపాల్ పాల్గొన్నారు. స్థానిక వివేకానంద పాఠశాల విద్యార్థులు ప్రత్యేక వేషధారణతో జాతీయ రహదారిలో నృత్యాలతో అలరించారు. అన్ని ప్రభుత్వ, ప్రైవేట్ పాఠశాలలు, ఆటో స్టాండ్‌లో స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలు ఘనంగా జరిపారు.

**రామకుప్పం :**స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలను మండల కార్యాలయంలో అధికారులు, నేతలు గాంధీ విగ్రహానికి పూజలు చేసి నివాళులు అర్పించి పతాకావిష్కరణ చేశారు.అన్ని ప్రభుత్వ కార్యాలయాలు, పాఠశాలల్లో జాతీయ పతాకావిష్కరణ చేశారు.కార్యక్రమంలో టిడిపి మండల అధ్యక్షుడు ఆనందరెడ్డి, ఎంపిపి సులోచన గుర్రప్ప, వైస్ ఎంపిపి వెంకటరామగౌడు, నేతలు సీతాపతి, రామూర్తి, చిన్నికృష్ణ, చలపతి, కృష్ణానాయక్, రామకృష్ణప్ప, సలాంసాబ్, విశ్వనాథ్, విజయ్‌రెడ్డి, చంద్రారెడ్డి, అల్లిశీను, బాలు, సుబ్రి, ఆదిల్, జ్ఞానశేఖర్‌రెడ్డి పాల్గొన్నారు.

## హోంగార్డ్ నాగరాజుకు ఉత్తమ ప్రశంసా పత్రం



**కల్లూరు, ఆగస్టు 15 ప్రభాతవార్త :** కల్లూరు పోలీస్ సర్కిల్ కార్యాలయంలో హోంగార్డు నాగరాజుకు, చిత్తూరులో శుక్ర వారం జరిగిన స్వాతంత్ర దినోత్సవ వేడుకలలో రాష్ట్ర ఆరోగ్య శాఖ మంత్రి సత్య కుమార్ యాదవ్ హోంగార్డ్ నాగరాజుకు ప్రశంసా పత్రం అందజేశారు. ప్రశంసా పత్రం అందుకున్న హోంగార్డు నాగరాజును, కల్లూరు సిఐ జయరామయ్య, ఎస్ఐ వెంకటేశ్వర్లు సిబ్బంది అభినందించారు.

## విద్యుత్‌షాక్‌తో జెసిబి ఆపరేటర్ మృతి



చౌడేపల్లి, ఆగస్టు 15 ప్రభాతవార్త

విద్యుత్ లైన్ల కింద జెసిబిని తరలిస్తున్న లారీ వెళుతూ వైర్లు తగలి జెసిబిలో వున్న వ్యక్తి మృతి చెందిన సంఘటన శుక్రవారం చౌడేపల్లిలో చోటు చేసుకొంది. రామసముద్రం మండలం టి.గొల్లపల్లికి చెందిన టి.సుబ్రమణ్యంరెడ్డి(30)జెసిబి ఆపరేటర్‌గా పనిచేస్తున్నాడు. ఈక్రమంలో ఎల్లార్‌బైలు నుంచి నెల్లూరుకు జెసిబిని లారీపై వుంచి తరలించే ప్రయత్నం చేస్తున్నారు. బోయకొండ-పుంగనూరు ప్రధాన రహదారిలో కొలింపల్లికి సమీపంలోని కరణంవారిపల్లి వద్దకు లారీ రాగానే పైనే వున్న విద్యుత్ వైర్లు జెసిబికి తగిలాయి. ఆ సమయంలో విద్యుత్ సరఫరా అవుతుండంటో జెసిబిలో వున్న సుబ్రమణ్యంరెడ్డి విద్యుత్ షాక్‌గురై కిందకు పడ్డాడు. ఈ ప్రమాదంలో అతను అక్కడిక్కడే మృతి చెందాడు. పోలీసులు ఈ మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు.

## ప్రతిభ కనబరచిన విద్యార్థులకు నగదు ప్రోత్సాహకాలు

చౌడేపల్లి, ఆగస్టు 15 ప్రభాతవార్త



పదిలో ప్రతిభ కనబరచిన విద్యార్థులకు దాత సుజేన్‌రాజు నగదు ప్రోత్సాహకాలందించాడు. స్థానిక ఉన్నతపాఠశాలలో రూ. 20వేలు, చారాల ఉన్నతపాఠశాలలో రూ. 10లు చొప్పున 7మంది విద్యార్థులు పదిలో ప్రతిభ కనబరినవారికందించారు. ప్రధానోపాధ్యాయుడు నాగరాజరెడ్డి, ఎంఇఓ కేశవరెడ్డి, సుజేన్‌రాజు మిత్ర బృందంప్రభాకర్,పరమేష్,ప్రద్వీరాజు,హేమంత్,అమరనాథ్,ఉపాధ్యాయులు,విద్యార్థులు పాల్గొన్నా రు.

## ఉన్నత వ్యక్తి అత్యుత్తమ పురష్కారం

చౌడేపల్లి, ఆగస్టు 15 ప్రభాతవార్త



ఉన్నత విలువలు గల వ్యక్తికి అత్యున్నత పురష్కారం లభించింది. విజయవాణి సంస్థల అధినేత నాయుని చంద్రశేఖర్‌మూర్తి వాణిజ్య, పారిశ్రామిక రంగాల్లో ఉత్తమ సేవలందించారు. దీంతో స్వాతంత్ర్య దినోత్సవ సంబరాల్లో భాగంగా చిత్తూరులో జరిగిన వేడుకల్లో ఆయనకు రాష్ట్ర మంత్రి సత్యకుమార్ ఉత్తమ ప్రశంసాపత్రం, జ్ఞాపికనందించారు. సమాజ సేవలో తనవంతు కృషి చేస్తూ అందరి బాగోగులు కోరే నాయుని చంద్రశేఖర్‌మూర్తికి పురష్కారం రావడంతో స్థానికులు ఆనందోత్సవాలు జరుపుకొంటున్నారు.

## ఎర్రకోటలో పురష్కారాన్నందుకొన్న సర్పంచు భాగ్యవతి

చౌడేపల్లి, ఆగస్టు 15 ప్రభాతవార్త



దేశరాజధాని ఢిల్లీలోని ఎర్రకోటలో జరిగిన స్వాతంత్ర్య సంబరాల్లో మండలంలోని మహిళా సర్పంచుకు పురష్కారం లభించింది. మండంలోని గడ్డంవారిపల్లి పంచాయతీ సర్పంచు భాగ్యవతిహరినాథ్ వాటర్‌షెడ్ నిర్వహణలో ప్రతిభను కనబరిచింది. దీంతో కేంద్ర మినిస్టరీ ఆఫ్ జలశక్తి ఆధ్వర్యంలో ఆమెను అవార్డుతో సన్మానించారు. పలువురు రాజకీయ నాయకులు, ప్రజాప్రతినిధులు, పారిశ్రామిక వేత్తలు భాగ్యవతిహరినాథ్‌ను అభినందించారు.

## శ్రీరామ ఇంజనీరింగ్ కాలేజీలో స్వాతంత్ర దినోత్సవ వేడుకలు



తిరుపతి విద్య, ఆగస్టు 15 ప్రభాతవార్త : స్థానిక కరకంబాడి రోడ్‌లో ఉన్న శ్రీరామ ఇంజనీరింగ్ కాలేజ్ లో 79వ స్వాతంత్ర దినోత్సవ వేడుకలు ఘనంగా నిర్వహించారు.ఈ కార్యక్రమంలో భాగంగా కళాశాల ప్రిన్సిపాల్ డా.కె.జయచంద్ర జాతీయ పతాకం ఎగుర వేశారు.అనంతరం ప్రసంగిస్తూ ఎంతో మంది మహనీయుల త్యాగం మన ఈ స్వాతంత్ర్య అని, ఈ రోజు మన దేశం అన్ని రంగాల్లోనూ ముందంజలో ఉంది అని తెలిపారు. కళాశాలవిద్యార్థులు అందరూ కలిసి జాతీయ గీతం ఆలపించారు.ఈ కార్యక్రమంలో కళాశాల చైర్మన్ మన్నెం.రామిరెడ్డి,డైరెక్టర్స్ మన్నెం.రామసుబ్బారెడ్డి,మన్నెం.అరవిందుకుమార్‌రెడ్డి,విద్యార్థులుపాల్గొన్నారు

## ఘనంగా పులి జన్మదిన వేడుకలు

**శ్రీకాళహస్తి ఆగష్టు 15 ప్రభాతవార్త:** ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర దేవాంగ సంక్షేమ సంఘం యువత అధ్యక్షులు పులి రామచంద్ర జన్మదిన వేడుకలను భాస్కరపేటలోని అంగరంగ వైభవంగా అభిమానుల మధ్య కోలాహలంగా నిర్వహించారు. అప్పిని సుధ,బండారు రవి,సాయిబాబా,కటికల రమేష్,మారి ఈశ్వరయ్య, యుగంధం`రెడ్డి, పులి మోహన్‌రావు, పులి నాగార్జున, పులి.రమేష్, పులి హేమసుందర్, రాజా,గౌరవబత్తిని ఈశ్వరయ్య,జగదీష్,బొమ్మన,సురేంద్ర జక్కల, సాంబయ్య, గుంటూరు తిరువళ్ళూరు పేనేటి సుబ్రమణ్యం,చల్లా చంద్రశేఖర్, పరాంధమ, సజ్జభాస్కర్, ఏరాసి.కుప్పయ్య,గోల్కొండ సుబ్రమణ్యం, కావటం ఈశ్వరయ్యలు పాల్గొన్నారు.

## ఘనంగా స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలు



**తవణంపల్లె, ఆగస్టు 15 ప్రభాతవార్త:** స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలను మండలంలో శుక్రవారంస్థానిక ఎంపీడీఓ కార్యాలయంలో ఎంపీపీ పట్నం ప్రతాప్‌రెడ్డి, తహశీల్దార్ సుధాకర్, పీహెచ్‌సీలో డాక్టర్ ప్రియాంక, వ్యవసాయశాఖలో ఏఓ జి.ప్రవీణ్, పీహెచ్‌సీలో డాక్టర్ కేశవనారాయణ, అరగొండ మేజర్ గ్రామ పంచాయతీలో సర్పంచ్ మల్లుదొరై ప్రశాంత్‌కుమార్, ఐరాల క్రాస్ సమీపంలోని శ్రీవినాయక విద్యామందిర్ పాఠశాలలో కరస్పాండెంట్ ఆర్.గణపతినాయుడులు జాతీయ జెండాను ఎగుర వేశారు. ఈకార్యక్రమంలో జడ్పీటీసీ భారతి మధుకుమార్, ఎంపీడీఓ హరిప్రసాద్‌రెడ్డి, పంచాయతీ కార్యదర్శి మురుగేశ్,సచివాలయ,వివిధ శాఖల సిబ్బంది, నాయకులు పాల్గొన్నారు.

***ఐరాలలో...*** మండలంలో స్వాతంత్ర్యదినోత్సవ వేడులకను శుక్రవారం ఎంపీడీఓ కార్యాల యంలో ఎంపీపీ చింతం మోహన్, తహశీల్దార్ కార్యాలయంలో తహశీల్దార్ లోకేశ్వరి, ఎంపీడీఓ కార్యాలయంలో ఎంపీడీఓ ధనలక్ష్మీలు మువ్వన్నెల జెండాను ఎగురవేశారు. అలాగే మండలంలోని ప్రభుత్వ కార్యాలయాలు, పాఠశాలలు, గ్రామ పంచాయతీ కార్యాలయాల్లో ఆయాశాఖల అధికారులు, సర ్పంచ్‌లు జాతీయ జెండాను ఆవిష్కరించి మిఠాయిలు పంచిపెట్టారు. ఈకార్యక్రమంలో వివిధ ప్రభుత్వ శాఖల అధికారులు, ప్రజా ప్రతినిధులు పాల్గొన్నారు.

## దేశ,రాష్ట్రాభివృద్ధికి అందరూ కలసికట్టుగా సాగాలి



**కాణిపాకం, ఆగస్టు 15 ప్రభాతవార్త:** దేశానికి స్వాతంత్ర్యం తీసుకురావ డానికి తాగ్యం చేసిన వారి ఆశయాలను గుర్తు చేసుకుంగూ వారు చూపిన మార్గంలో నడుస్తూ దేశం, రాష్ట్రం అబివృద్ధికి కుల, మత, ప్రాంతం బేధం లేకుండా కలసి కట్టుగా ముందుకు సాగాలని పూతలపట్టు ఎమ్మెల్యే కలికిరి మురళీమోహన్ అన్నారు. శుక్రవారం కాణిపాకం గ్రామ పంచాయతీ, స్థానిక జడ్పీ ఉన్నత పాఠశాలలో జరిగిన 79వ స్వాతంత్ర్య దినోత్సవం వేడుకల్లో ఎమ్మెల్యే ముఖ్య అతిథిగా పాల్గొని గాంధీ, అంబేద్కర్ చిత్రపటాలకు పూలమాలలు వేసి నాయకులు, ఉద్యోగులు, విద్యార్థుల, ప్రజల సమక్షంలో జాతీయ జెండాను ఎగురవేశారు.ఈకార్యక్రమంలో స్థానిక సర్పంచ్ కెఎస్.శాంతిసాగర్‌రెడ్డి,కార్యదర్శి డిల్లీబాబు, ఐరాల జడ్పీటీసీ సుచిత్ర, బంగారుపాళ్యం ఏఎంసీ ఛైర్మన్ భాస్కర్ నాయుడు, మండల టీడీపీ అధ్యక్షుడు హరిబాబునాయుడు, పోల్ మేనేజ్మెంట్ కో-ఆర్డినేటర్ గిరిధర్‌బాబు, మాజీ జడ్పీటీసీ లత, కాణిపాకం ఆలయ మాజీ ఛైర్మన్ మణినాయుడు,నాయకులు మధుసూధన్‌రావు, పూర్ణచంద్రరావు,పాఠశాల ఉపాధ్యాయులు,విద్యార్థులు పాల్గొన్నారు.

## సుబ్రమణ్య స్వామికి గణనాధుని పట్టువస్త్రసాలు



**కాణిపాకం, ఆగస్టు 15 ప్రభాతవార్త:** పాకాల మండలం ఊట్లవారిపల్లె పాళ్యం కొండపై వెలసిన శ్రీవల్లి దేవయాని సమేత శ్రీసుబ్రమణ్య స్వామివారికి సత్యప్రమాణాలకు నెలవైన కాణిపాకం శ్రీవరసిద్ధి వినాయకస్వామి దేవస్థానం తరపున శుక్రవారం పట్టువస్త్రాలను అందజేశారు. ఈమేరకు స్థానిక ఎమ్మెల్యే డాక్టర్ కలికిరి మురళీమోహన్ దంపతులు ఆలయ ఈఓ పెంచల కిషోర్, అర్చకులు, వేదపండితులు పట్టువస్త్రాలను తీసుకెళ్ళగా...చంద్రగిరి ఎమ్మెల్యే పులివర్తి నాని కుమారుడు పులివర్తి వినీల్ దంపతులతో కలసి మంగళ వాయిద్యాల నడుమ ఊరేగింపుగా తీసుకెళ్ళి స్వామివారికి సమర్పించారు. అలాగే ఎమ్మెల్యేలు మురళీమోహన్, పులివర్తి వినీల్ దంపతులకు స్వామివారి దర్శనానంతరం తీర్థ, ప్రసాదాలను అందజేశారు. ఈకార్యక్రమంలో చంద్రగిరి ఎమ్మెల్యే పులివర్తి నాని,కాణిపాకం దేవస్థానం మాజీ ఛైర్మన్ మణినాయుడు, ఐరాల జడ్పీటీసీ సుచిత్ర, మాజీ జడ్పీటీసీ లత,ఊట్లవారిపల్లె ఆలయ అధికారులు, స్థానిక నాయకులు, ప్రజాప్రతినిధులు పాల్గొన్నారు.

## అరగొండలో ఘనంగా భరణి వేడుకలు



తవణంపల్లె, ఆగస్టు 15 ప్రభాతవార్త: మండలంలోని అరగొండలో వెలసిన శ్రీస్వయంభువనేశ్వర కుమారస్వామి దేవస్థానంలో జరుగుతున్న ఆడికృత్తిక ఉత్సవాల్లో భాగంగా శుక్రవారం భరణి వేడుకలు అత్యంత ఘనంగా నిర్వహించారు. ఆలయంలో ప్రతి ఏటా ఆలయంలో రెండు రోజుల పాటు ఆడికృత్తిక ఉత్సవాలను అత్యంత ఘనంగా నిర్వహిస్తుంటారు. ఈమేరకు ఆలయ ధర్మకర్త పద్మవిభూషణ్ డాక్టర్ ప్రతాప్.సి.రెడ్డి ఆధ్వర్యంలో శుక్రవారం భరణి వేడుకలను నిర్వహించారు. ఈసందర్భంగా అరగొండలోని శ్రీకోదండరామస్వామి దేవస్థానంలో ఉదయం పైమాగంకు చెందిన కెవి. ప్రకాష్‌రెడ్డి సోదరులచే సుబ్రమణ్య స్వామివారికి అభిషేక ఆరాధనలు నిర్వహించారు. అనంతరం శ్రీవళ్ళి దేవయాన సుబ్రమణ్య స్వామివారికి, శ్రీకామాక్షాంబ శ్రీస్వయంభు వనేశ్వర స్వామివార్లకు, శ్రీసీతా కోదండరామస్వాముల వారికి, శ్రీరుక్మిణి సత్యభామ వేణుగోపాలస్వామి వార్లకు ఎ.కిషోర్‌రెడ్డి, ఎ.మాధవిలచే కళ్యాణోత్సవంను అత్యంత ఘనంగా శాస్త్రోక్తంగా నిర్వహించారు.

## 'సైనికా.. ఓ సైనికా' సిడి ఆవిష్కరించిన ఎంపి

**చిత్తూరురూరల్, ఆగస్టు 15 ప్రభాతవార్త:** సరిహద్దులో దేశం కోసం ప్రాణాలు అర్పిస్తున్న వీర సైనికుల



గాధ లను వివరిస్తూ ఎండ్లూరి జయచంద్ర చౌదరి నటించి, నిర్మాతగా తీసిన ఓ వీడియో సాంగ్ సిడిని చిత్తూరు పార్లమెంటు సభ్యులు దగ్గుమళ్లప్రసాదరావు శుక్రవారం ఆవిష్కరించారు. ఈ సందర్భంగా జయచంద్ర మాట్లాడుతూ దీనికి సంబంధించిన పూర్తి వీడియో సాంగ్‌ను యుట్యూబ్‌నందు (చిత్తూరు కుర్రాడు) వీక్షించి తనను ఆశీర్వదించాలని కోరారు.

## రూ.498 కోట్ల విలువైన ఆస్తులు పంపిణీ చేసిన మంత్రి

**చిత్తూరు, ఆగస్టు 15 ప్రభాతవార్త:** చిత్తూరు జిల్లా పోలీసు శిక్షణా మైదానంలో 79వ స్వాంతత్ర్య దినోత్సవ వేడుకలు పురస్కరించుకుని వివిధ ప్రభుత్వ శాఖలకు చెందిన 498 కోట్ల రూపాయల విలువైన పథకాలు, ఆస్తులను లబ్ధిదారులకు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో ఎంపీ దగ్గుమళ్ళ ప్రసాదరావు, కలెక్టర్ సుమిత్‌కుమార్, ప్రభుత్వ విప్, జిడినెల్లూరు ఎమ్మెల్యే డాక్టర్ విఎం థామస్, చిత్తూరు ఎమ్మెల్యే గురజాల జగన్మోహన్‌నాయుడు, ఎస్పీ మణికంఠ చందోలు, జాయింట్ కలెక్టర్ జి.విద్యాధరి, డిఆర్‌డిఎ పిడి శ్రీదేవి, ఇతర జిల్లా అధికారులు పాల్గొన్నారు.



## స్టాల్స్ పరిశీలించిన మంత్రి సత్యకుమార్ యాదవ్

**చిత్తూరు, ఆగస్టు 15 ప్రభాతవార్త:** జిల్లా పోలీసు శిక్షణా మైదానంలో శుక్రవారం నిర్వహించిన 79వ



స్వాతంత్ర్య దినోత్సవ వేడుకల్లో వివిధ ప్రభుత్వ శాఖలు ఏర్పాటు చేసిన స్టాల్స్‌ను రాష్ట్ర ఆరోగ్య, వైద్యవిద్యశాఖ మంత్రి సత్యకుమార్ యాదవ్ పరిశీలించారు. ఈ కార్యక్రమంలో కలెక్టర్ సుమిత్‌కుమార్, ఎంపీ దగ్గుమళ్ళ ప్రసాదరావు, ఎస్పీ మణికంఠ చందోలు, ఎమ్మెల్యే గురజాల జగన్మోహన్‌నాయుడు, ప్రభుత్వ విప్ డాక్టర్ విఎం థామస్, మే యర్ అముద, జాయింట్ కలెక్టర్ జి.విద్యాధరి, మేయర్ కఠారి హేమలత తదితరులు పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో పట్టు పరిశ్రమల శాఖ, ఉద్యాన శాఖ, ఎపిఎంఐపి, వైద్య ఆరోగ్యశాఖ, జిల్లా గ్రామీణాభివృద్ధి శాఖ, మెప్మా, విభిన్న ప్రతిభావంతులు వయోవృద్ధుల సంక్షేమ శాఖలు స్టాల్స్ ఏర్పాటు చేశాయి.

## దేశమంతా జాతీయ పతాకం రెపరెప



**చిత్తూరు, ఆగస్టు 15 ప్రభాతవార్త:** స్వాతంత్ర్య దినోత్సవం పురస్కరించుకుని శుక్రవారం కాశ్మీర్ నుండి కన్యాకుమారి వరకు మువ్వెన్నల జెండా రెపరెపలాడు తుందని జిల్లా కేంద్ర సహకార బ్యాంకు ఛైర్మన్ అమాస రాజశేఖర్‌రెడ్డి అన్నారు. 79వ స్వాతంత్ర్య దినోత్సవంను పురస్కరించుకుని శుక్రవారం డిసిసిబి కార్యాలయ ఆవరణలో ఛైర్మన్ అమాస రాజశేఖర్‌రెడ్డి జాతీయ జెండాను ఎగురవేశారు. ఈ కార్యక్రమంలో డిసిసిబి సిఇఓ శంకర్‌బాబు, డిజిఎం మనోహర్‌గౌడ్, ఏజిఎం గంగిరెడ్డి, లిల్లీ క్యాథరీన్, బ్యాంకు సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## జెండాను ఆవిష్కరించిన ఛైర్మన్ గోవిందప్ప



**చిత్తూరుహెల్త్, ఆగస్టు 15 ప్రభాతవార్త:** 79వ స్వాతంత్ర్య దినోత్సవం పురస్కరించుకుని జిల్లా పరిషత్ కార్యాలయ ఆవరణలో శుక్రవారం జడ్పీ ఛైర్మన్ గోవిందప్ప శ్రీనివాసులు జాతీయ జెండాను ఆవిష్కరించారు. జడ్పీ సిఇఓ రవికుమార్ నాయుడు, జడ్పీ మహిళా శిశు సంక్షేమ స్టాండింగ్ కమిటీ ఛైర్‌పర్సన్ భారతి,జిల్లాపరిషత్‌అధికారులు,సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## జిల్లా స్థాయిగా ప్రభుత్వ ఆసుపత్రి : ఎమ్మెల్యే

**పలమనేరు, ఆగస్టు 15 ప్రభాతవార్త:** పలమనేరు ప్రభుత్వ ఆసుపత్రిని జిల్లా స్థాయి ఆసుపత్రిగా అభివృద్ధి చేస్తామని ఎమ్మెల్యే అమరనాథరెడ్డి ప్రక టించారు. 79వ స్వాతంత్ర్య దినోత్సవం సందర్భంగా శుక్ర వారం స్థానిక ప్రభుత్వ ఆసుపత్రిలో జాతీయ జెం డాను ఎగురవేశారు. ఈ సందర్భంగా మాట్లాడు తూ ట్రామాకేర్, డయా లసిస్, కేంద్రాలు,లిఫ్ట్, సోలార్ సిస్టమ్‌తో పాటు పలు అభివృద్ధి పనులు చేపడతామని వివరించారు.మున్సిపల్ కమీషనర్ ఎస్వీ రమణారెడ్డి, సూపర్‌బజార్ అధ్యక్షుడు ఆర్వి బాలాజీ, ఆసుపత్రి అడ్వయిజరీ కమిటీ సభ్యులు నాగరాజు, సుధాకర్, చంద్రకళ వైద్యులు శారదాదేవి, సుబ్రమణ్యం, యుగంధర్, మీనాక్షి తదితరులు పాల్గొన్నారు.



# చిత్తూరు డివిజన్

చిత్తూరు, గంగాధరనెల్లూరు, పూతలపట్టు, పలమనేరు, కుప్పం

## వాడు వాడల త్రివర్ణ పతాకం రెపరెపలు



**పుంగనూరు, ఆగస్టు 15 ప్రభాతవార్త :** పట్టణ, గ్రామీణ ప్రాంతాల్లో శుక్రవారం స్వాతంత్ర దినోత్సవాన్ని వైభవంగా నిర్వహించుకున్నారు. ప్రతి కూడలిలో ప్రతి వీధిలో ప్రతి ఇంటిపై త్రివర్ణ పతాకం రెపరెపలాడింది. ప్రభుత్వ కార్యాలయాల వద్ద ప్రజా ప్రతినిధులు జండా ఎగురవేయగా, బిజెపి చేపట్టిన హర్ ఘర్ తిరంగా కార్యక్రమంతో చైతన్యవంతులై ప్రజలు తమ ఇండ్ల మీద జాతీయ జెండా ఎగరవేశారు. తెలుగుదేశం పార్టీ రూరల్ అధ్యక్షుడు మాధవరెడ్డి పట్టణ అధ్యక్షుడు సివిరెడ్డిలు తమ ప్రాంతాలలో వేడుకలలో పాల్గొన్నారు. చెదళ్లలో జనసేన నాయకుడు వేణుగోపాల్ రెడ్డి పతాకావిష్కరణ చేశారు. ప్రభుత్వ కళాశాలలో ఉన్నత పాఠశాలలో ప్రాథమిక పాఠశాలలో ఓటీపడి స్వాతంత్ర దినోత్సవాన్ని పండుగలా నిర్వహించారు.

## అమరవీరుల త్యాగఫలం స్వాతంత్ర్యం



**పూతలపట్టు, ఆగస్టు 15 ప్రభాతవార్త :** సమర యోధుల పోరాటబలం అమరవీరుల త్యాగబలం బ్రిటిష్ పాలకుల పై తిరుగులేని విజయం మన 79వ స్వతంత్ర దినోత్సవం అని తెలుగుదేశం పార్టీ నాయకులు గుంటూరు మురళి అన్నారు. పూతలపట్టు అంగనవాడి సెంటర్‌లో గ్రామ సచివాలయంలో జెండా ఎగరవేశారు. ఈ కార్యక్రమంలో పూతలపట్టు సర్పంచ్ మాసలమని, ఉప సర్పంచ్ మెడికల్ షాప్ బాబు రెడ్డి, సెక్రటరీలు చంద్రమోళి, అనిత, నాయకులు షణ్ముఖం తదితరులు పాల్గొన్నారు.

## బృందావన్ పాఠశాలలో స్వాతంత్ర్యదినోత్సవ వేడుకలు



**చిత్తూరురూరల్, ఆగస్టు 15 ప్రభాతవార్త:** చిత్తూరు పట్టణం, సంతపేటలోని బృందావన్ సీనియర్ సెకండరీ పాఠశాల నందు శుక్రవారం ప్రిన్సిపాల్ శైలజకుమారి, డైరెక్టర్ ప్రియా తేజ, అకడమిక్ డీన్ రూపరాణిలు పూజా కార్యక్రమంలో స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలను ఘనంగా నిర్వహించారు. నాటక పోటీలను నిర్వహించి, చక్కగా ప్రదర్శించిన విద్యార్థిని విద్యార్థులకు మొదటి, దృతీయ, తృతీయ బహుమతులను వైస్‌ప్రిన్సిపాల్ ప్రేమలత, డైరెక్టర్ ప్రియా తేజలుఅందజేసారు.పాఠశాలప్రిన్సిపాల్,డైరెక్టర్‌లతోపాటుఅధ్యాపకులు,విద్యార్థిని,విద్యార్థులుపాల్గొన్నా రు

## ఘనంగా స్వాతంత్ర్యదినోత్సవ వేడుకలు



**చిత్తూరురూరల్, ఆగస్టు 15 ప్రభాతవార్త:** చిత్తూరు విజయం సిబీఎస్‌ఈ పాఠశాల నందు విద్యాసంస్థల అధినేత డా. తేజోమూర్తి అధ్యక్షతన 79వ స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలు ఘనంగా నిర్వహించారు. విజయం అకడమిక్ డైరెక్టర్ డా. శైలజమూర్తి మాట్లాడుతూ తల్లిదండ్రుల మంచి ఆలోచనలు, నడవడికలు పిల్లలను మంచి దారిలో నడిపిస్తాయని, పిల్లలు దేశాన్ని నడిపించే రథసారధులని పేర్కొన్నారు.ఈ కార్యక్రమంలో సిబీఎస్‌ఈ ప్రధానోపాధ్యాయురాలు అఖిలరమేష్, స్టేట్‌బోర్డు ప్రధానోపాధ్యాయురాలు శ్రీదేవి, ఎంబిఎ, ఎంసిఎ కళాశాల ప్రిన్సిపాల్ జయంత్, జూనియర్ కళాశాల ప్రిన్సిపల్ జీవరత్నం నాయుడు, డిగ్రీ కాలేజ్ ప్రిన్సిపాల్ దేవేంద్రన్, ఇంజనీరింగ్ కాలేజ్ ప్రిన్సిపల్ గోపి పాల్గొన్నారు.

## అధికారికంగా సర్దార్ గౌతులచ్చన్న జయంతి



**చిత్తూరురూరల్, ఆగస్టు 15 ప్రభాతవార్త:** అనేక పోరాటాలు చేసిన సర్దార్ గౌతు లచ్చన్న జయంతిని రాష్ట్ర వ్యాప్తంగా అధికారికంగా నిర్వహించాలని కూటమి ప్రభుత్వం ఆదేశాలు జారీచేయడం చాలా సంతోషదాయకమని జిల్లా ఈడిగ గౌడ్ సంక్షేమ సంఘఅధ్యక్షులు అట్లూరిశ్రీనివాసులు పేర్కొన్నారు. ఈ క్రమంలో జిల్లా పర్యటనకు విచ్చేసిన రాష్ట్రవైద్యవిద్య ఆరోగ్యశాఖమంత్రి సత్యకుమార్‌ను మర్యాదపూర్వకంగా కలసి దుశ్శాలువతో సత్కరించారు.

## వాడవాడల స్వాతంత్ర దినోత్సవ వేడుకలు



**సోమల, ఆగస్టు 15 ప్రభాతవార్త:** మండలంలోని ప్రతి గ్రామంలోనూ 79వ స్వాతంత్ర దినోత్సవ వేడుకలు ఘనంగా నిర్వహించారు. తాసిల్దార్ కార్యాలయంలో తహశీల్దార్ మధుసూదన్ మువెన్నెల జెండాను ఎగుర వేశారు. మండల పరిషత్ కార్యాల యంలో ఎంపీపీ ఈశ్వరయ్య జండా ఆవిష్కరణ చేశారు. సోమల పోలీస్ స్టేషన్లో ఎస్ఐ శివశంకర్ జెండాను ఎగురవేశారు. సోమల జూనియర్ కళాశాలలో కళాశాల అభివృద్ధి కమిటీ ఛైర్మన్ కోటేశ్వరరావుతో కలిసి ప్రిన్సిపాల్ అమరేంద్రబాబు జెండాను ఎగురవేశారు. సోమల జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల విద్యార్థులు భారీ త్రివర్ణ పతాకంతో పురవీధుల్లో ఊరేగింపు నిర్వహించారు. కందూరు పంచాయతీ కార్యాలయం వద్ద జనసేన నాయకులు పంచాయతీ సిబ్బందితో కలిసి వేడుకల్లో పాల్గొన్నారు.

## వాడవాడల త్రివర్ణపతాకం రెపరెపలు



**వెదురుకుప్పం, ఆగస్టు 12 ప్రభాతవార్త :** 79వ స్వాతంత్ర్య దినోత్సవం పురష్కరించుకుని మండలంలోని ఎంపిడివో కార్యాలయంలో ఎంపిపి బండి నాగరాణి,ఎంపిడివో పురుషోత్తం, తహశీల్ధార్ బాబు, ఎస్ఐ వెంకటసుబ్బయ్య, మండల విద్యాశాఖాధికారి దామోదరం, వ్యవసాయాధికారిణి వనిత, వెలుగు ఎపియం పరుశురామ రెడ్డి, ప్రాథమి, ప్రాథమికోన్నత, ఉన్నత పాఠశాలలో ప్రధానోపాధ్యాయులు, ఉపాధ్యాయుల ఆధ్వర్యంలో జెండా ఎగురవేసి వందన సమర్పణ చేశారు.ఈ కార్యక్రమంలో స్థానిక ఎంపిటిసి పుత్తూరు రాధికపురంధర్ రెడ్డి, పలువురు అధికారులు పాల్గొన్నారు.

## ఆరోగ్య కేంద్రం మంజూరుకు ఆరోగ్యశాఖామంత్రికి వినతి



**వెదురుకుప్పం, ఆగస్టు 12 ప్రభాతవార్త :** మండలంలోని తిరుమలయ్యపల్లెలో ప్రాథమిక ఆరోగ్య కేంద్రం మంజూరు చేయాలని శుక్రవారం మండల భారతీయ జనతా పార్టీ నాయకులు రాష్ట్ర ఆరోగ్యశాఖామంత్రి సత్యకుమార్ యాదవ్‌కు వినతి పత్రం సమర్పించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ మండలంలో పచ్చికాపల్లంలో ప్రాథమిక ఆరోగ్య కేంద్రం ఉందని అక్కడికి తిరుమలయ్యపల్లె, దేవరగుడిపల్లె, బొమ్మయ్యపల్లె, గొడుగుచింత, అగ్గిచేనుపల్లె పంచాయితీ పరిధిలోగల రోగులు వెళ్ళలంటే చాలా కష్టలకు ఓర్చుకుని వెళ్ళవలసి వస్తుందని అత్యవసరమైయితే వెళ్ళడంకు బస్సు సౌకర్యం తక్కువగా ఉంటుందని మంత్రి దృష్టికి తీసుకువెళ్ళి వివరించడం జరిగిందన్నారు.రాష్ట్ర ప్రభుత్వ విఫ్ మరియు గంగాధర నెల్లూరు నియోజకవర్గంఎమ్మెల్యే డాక్టర్ వియం.థామస్, భారతీయ జనతాపార్టీ జిల్లా అధ్యక్షులు జగదీశ్వర్ నాయుడు, నియోజకవర్గం బిజెపి ఇన్‌చార్జీ రాజేంద్రన్, వెదురుకుప్పం మండల బిజెపి అధ్యక్షులు బోడి రెడ్డి అశోక్ రెడ్డి, రాష్ట్ర కౌన్సిల్ సభ్యులు కామసాని చంగారెడ్డి, మంత్రికి వినతి పత్రం సమర్పించారు.

## పట్టు వస్త్రాలు సమర్పించిన ఎమ్మెల్యే పెద్దిరెడ్డి



**సదుం, ఆగస్టు 15 ప్రభాతవార్త :** ఆడికృతిక ఉత్సవాల్లో భాగంగా స్థానిక శ్రీ వల్లి దేవసేన సమేత సుబ్రమణ్య స్వామి ఆలయంలో శుక్రవారం భరణి కావడులు నిర్వహించారు. ఈ సందర్భంగా పుంగనూరు శాసనసభ్యులు మాజీ మంత్రి పెద్దిరెడ్డి రామచంద్రారెడ్డి ఆయన సతీమణి స్వర్ణలత రెడ్డిలు స్వామివారికి పట్టు వస్త్రాల సమర్పించారు. అంతకుముందు తాటి గుంట పాలెంలో కొత్తగా నిర్మించిన శ్రీ వరసిద్ధి వినాయక స్వామి ఆలయాన్ని ఆయన ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో ఆయనతోపాటు చిత్తూరు మాజీ ఎంపీ రెడ్డప్ప, జడ్పీ మాజీ వైస్ చైర్మన్ పెద్దిరెడ్డి,జడ్పిటిసి సోమశేఖర్ రెడ్డి, సదుం వైస్ ఎంపీపీలు అమరావతి పుట్రాజ్ ధనంజయ రెడ్డి చౌడేపల్లి మాజీ ఎంపీపీ అంజి బాబు చౌడేపల్లె పిహెచ్ సి మాజీ అధ్యక్షుడు కళ్యాణ్ ,సింగిల్ విండో మాజీ అధ్యక్షుడు నరసింహులు, సదుం కో ఆప్షన్ నెంబర్ ఇమ్రాన్, మాజీ ఎంపీపీ వెంకటస్వామి, సర్పంచ్‌లు హనుమంత్ రెడ్డి, శ్రీనివాసులురెడ్డి, ఆలయ కమిటీ చైర్మన్ కృష్ణారెడ్డి, మల్ రెడ్డి, మోహన్ రెడ్డి, మేస్త్రి రాజన్న తదితరులు పాల్గొన్నారు.

## కాణిపాకంలో ఘనంగా సాతంత్ర్య దినోత్సవ వేడుకలు



**కాణిపాకం, ఆగస్టు 15 ప్రభాతవార్త:** ప్రముఖ పుణ్యక్షేత్రమైన కాణిపాకం శ్రీవరసిద్ధి వినాయకస్వామివారి దేవస్థానంలో శుక్రవారం భారత 79వ సాత ంత్ర్య దినోత్స వేడుకలను అత్యంత ఘనంగా నిర్వహించారు.ఈసందర్భంగా స్థానిక ఈఓ కార్యాలయ భవనంపై ఆలయ ఈఓ కె.పెంచల కిషోర్ జాతీయ పతాకాన్ని ఆవిష్కరించి సెక్యూరిటీ సిబ్బంది నుండి గౌరవవందనం స్వీకరించారు. అనంతరం మిఠాయిలను పంచిపెట్టారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ ఆలయ దర్శనార్థం వచ్చే భక్తులకు ఆలయ అధికారులు, సిబ్బంది సమన్వయంతో సేవలందించి ఆలయ అభివృద్ధికి తోడ్పడాలని తెలిపారు. ఈకార్యక్రమంలో ఏఈఓలు రవీంద్రబాబు, ఎస్వీ,కృష్ణారెడ్డి, ధనుంజయ, సూపరెంటెంట్‌లు వాసు, కోదండపాణి, సీఎఫ్ ఓ నాగేశ్వరరావు, అర్చకులు, వేదపండితులు, దేవస్థాన సిబ్బంది పాల్గొన్నారు.

## సిఎంఏ తిరుపతి చాప్టర్‌లో స్వాతంత్ర వేడుకలు



**తిరుపతి విద్య, ఆగస్టు 15 ప్రభాతవార :** ఆగష్టు 15వ తేదిని పురస్కరించుకుని తిరుపతిలోని సిఎంఏ (కాస్ట్ అకౌంటెన్సీ) చాప్టర్‌లో స్వాతంత్రదినోత్సవ వేడుకలు ఘనంగా జరిగాయి.ఈ కార్యక్రమానికి ప్రత్యేక అతిథిగా అంతర్జాతీయ అథ్లెట్ శ్రీమునీర్ అహ్మద్ షేక్ పాల్గొని, ముఖ్య అతిధి చాప్టర్ చైర్మన్ అయిన సిఎంఏ ఆల పార్థసారధి తో కలిసి జెండా వందనం చేశారు.

## మహిళా హాస్టల్ నూతన భవనం ప్రారంభం



**తిరుపతి విద్య, ఆగస్టు 15 ప్రభాతవార్త :** ఎస్వీయూ ఇంజనీరింగ్ కళాశాలలో విద్యార్థినుల కోసం పూర్వ విద్యార్థుల ఆర్థిక సహాకారంతో నిర్మించిన నూతన హాస్టల్ సముదాయలోని మొదటి దశలో 28 గదులను వీసీ అప్పారావు, రిజిస్ట్రార్ భూపతి నాయుడు ప్రారంభించారు.శుక్రవారం జరిగిన ఈ కార్యక్రమా నికి ఇంజనీరింగ్ కాళాశాల పూర్వవిద్యార్థుల సంఘం తరపున శివరామి రెడ్డి హాజరయ్యారు.ఈ సందర్భంగా వీసీ మాట్లాడుతూ ఇంజనీరింగ్ కళాశాలలో విద్య పూర్తి చేసి ఉన్నత స్థానంలో ఉన్న పూర్వవిద్యార్థులు ప్రస్తుతం విద్యనభ్యసిస్తున్న విద్యార్థినుల కోసం నిర్మించిన బిల్డింగ్ తొలి భాగాన్ని ప్రారంభించడం గర్వంగా ఉందన్నారు. బిల్డింగ్ సముదాయానికి శ్రీ పద్మావతి మహిళా హాస్టల్ అని నామకరణం చేయడం జరిగిందన్నారు. రిజిస్ట్రార్ ఆచార్య భూపతి నాయుడు మాట్లాడుతూ ఇంజనీరింగ్ పూర్వ విద్యార్థులు రూ. 25 కోట్లతో 130 గదులతో 520 మంది విద్యార్థినులకు వసతి సముదాయాన్ని నిర్మించడం అభినందనీయమని కొనియాడారు. ఈ కార్యక్రమంలో ప్రిన్సిపాల్ శ్రీనివాసులు, వైస్ ప్రిన్సిపాల్ ఆచార్య సుబ్బారావు, పూర్వ విద్యార్థుల కమిటీ సభ్యులు ఆచార్య సత్యనారాయణ, ఆచార్య దామోదర్ రెడ్డి, ఆచార్య కెఎం భాను,పాల్గొన్నారు.

## మహానుభావుల త్యాగ ఫలితమే స్వాతంత్రం



**తిరుపతి క్రీడ, ఆగస్టు 15 ప్రభాతవార్త:** ఎందరో మహానుభావుల త్యాగ ఫలితం మనం ఈనాడు అనుభవిస్తున్న స్వాతంత్ర్యం అని శాప్ ఛైర్మన్ అనిమిని రవినాయుడు పేర్కొన్నారు. 79వ స్వాతంత్ర్య దినోత్సవం సందర్భంగా తిరుపతిలోని శ్రీ శ్రీనివాస స్పోర్ట్స్ కాంప్లెక్స్‌లో జాతీయ జెండాను ఎగురవేశారు. ఈ సందర్భంగా క్రీడాకారులు, డీఎస్ఏ అధికారులతో కలిసి జెండా వందనం చేసి అందరికీ స్వాతంత్ర్య దినోత్సవ శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో డీఎస్డీఓ శశిధర్, తిరుపతి టీడీపీ నగర ప్రధాన కార్యదర్శి మహేష్ యాదవ్, తెలుగుయువత నాయకులు తోట వాసుదేవ, రంజిత్ నాయుడు, హేమంత్ రాయల్, లోకేష్ రాయల్, గోపీకృష్ణ, తదితరులు పాల్గొన్నారు.

## స్వాతంత్ర దినోత్సవ వేడుకల్లో ఎమ్మెల్యే



**పాకాల, ఆగస్టు 15 ప్రభాతవార్త:** మండల పరిధిలోని అన్ని ప్రభుత్వ కార్యాలయాలు పోలీస్ స్టేషన్, ఫైర్ స్టేషన్, సబ్ రిజిస్ట్రార్ కార్యాలయం, మాజీ సైనిక్ ఉద్యోగులు అన్ని ప్రైవేటు పాఠశాలల్లో అందరూ వారి వారి కార్యాలయాల యందు ఘనంగా 79వ స్వాతంత్ర దినోత్సవ వేడుకలను మువ్వన్నెల జెండాను శుక్రవారం ఎగరేసి జరుపుకున్నారు. పాకాల ప్రభుత్వ బాలుర కళాశాల నందు స్థానిక చంద్రగిరి నియోజకవర్గం శాసనసభ్యులు పులివర్తి నాని ప్రధాన అతిథిగా హాజరై జాతీయ జెండా ఆవిష్కరించారు. విద్యార్థులతో కలసి జాతీయ గీతాన్ని ఆలపిస్తూ, దేశభక్తి గీతాల ద్వారా స్వాతంత్ర్య సమరయోధుల త్యాగాలను స్మరించుకున్నారు. ఈ కార్యక్రమంలో కూటమి నాయకులు, ప్రజాప్రతి నిధులు, విద్యార్థులు, తల్లిదండ్రులు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

## వాడవాడలా స్వాతంత్ర దినోత్సవ వేడుకలు



వడమాలపేట, ఆగస్టు 15 ప్రభాతవార్త: 79వ స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలను వడమాలపేట మండలంలో శుక్రవారం తహాశీల్దార్ జరీనా జాతీయ పతాకాన్ని ఎగురవేసి పోలీసు వందనం స్వీకరించారు. ఎంపీడీవో కార్యాలయంలో ఎంపీపీ విజయలక్ష్మి, పోలీస్‌స్టేషన్‌లో ఎస్ఐ ధర్మారెడ్డి జాతీయ పతాకాన్ని ఎగురవేశారు. మండలంలోని అన్ని ప్రభుత్వ, ప్రైవేటు పాఠశాలలో జాతీయ పతాకాన్ని ఎగురవేశారు.అంబేద్కర్ యువజన సంఘం నాయకులు స్వాతంత్ర్య దినోత్సవం సందర్భంగా వడమాలపేటలో అంబేద్కర్ విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు.

## మహిళలు ఉచితంగా రాష్ట్రమంతా ప్రయాణం : ఎమ్మెల్యే



**సత్యవేడు, ఆగస్టు 15 ప్రభాతవార్త:** సత్యవేడు నియోజకవర్గ కేంద్రమైన సత్యవేడు డిపోలో స్త్రీ శక్తి పథకం ద్వారా మహిళలకు ఉచిత బస్సు ప్రయాణాన్ని ఎమ్మెల్యే ఆదిమూలం అట్టహాసంగా ప్రారంభించారు. శుక్రవారం సాయంత్రం జరిగిన ఈ కార్యక్రమంలో మహిళలకు బస్సులో రాయితీ(జీరో) టికెట్‌ని ఎమ్మెల్యే ఆదిమూలం అందజేశారు. అనంతరం మహిళల ఉచిత ఆర్టీసీ బస్సుకు గుమ్మడికాయతో దిష్టి తీసి, పూజలు అనంతరం ఎమ్మెల్యే జెండా ఊపి బస్సు సర్వీసును ప్రారంభించారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన సమావేశంలో ఎమ్మెల్యే మాట్లాడుతూ ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు ఎన్నికల్లో ఇచ్చిన సూపర్‌సిక్స్ హామీల మేరకు స్త్రీ శక్తి పథకం ద్వారా మహిళలకు ఉచిత బస్సు ప్రయాణాన్ని ప్రారంభించడం సంతోషంగా ఉందన్నారు. కార్యక్రమంలో ఆర్టీసీ డీఎం తహసీల్దార్, ఎంపీడీవో, ఇతర శాఖల అధికారులు, ప్రజాప్రతినిధులు, కూటమి పార్టీలకు చెందిన నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## వాడవాడలా జాతీయ జెండా రెపరెపలు



**విజయపురం, ఆగస్టు 15 ప్రభాతవార్త:** 79వ స్వాతంత్ర్య దినోత్సవాన్ని పురస్క రించుకుని శుక్రవారం ఎంపీడీవో కార్యాలయం వద్ద ఎంపీపీ జమున, వైస్ ఎంపీపీ మంజు బాలాజీ, ఎంపీడీవో రాజేంద్ర, తహసీల్దార్ కార్యాలయం వద్ద తహసీల్దార్ కిరణ్, ఎంఈవో కార్యాలయం వద్ద ఎంఈవో హరిప్రసాద్ వర్మ, పీఏసీఎస్ కార్యాలయం వద్ద అధ్యక్షుడు బాబుయాదవ్, పీహెచ్‌సీ కార్యాలయం వద్ద డాక్టర్ విష్ణుప్రియ, పోలీస్‌స్టేషన్ ఆవరణలో ఎస్ఐ మహేష్ తదితరులు జెండాను ఆవిష్కరించగా టీడీపీ మండల అధ్యక్షుడు రమేష్‌రాజు, ఆర్ఎస్ డీటీ అశోక్, ఎంఆర్ఐ మార్కండేయ, పలువురు అధికారులు, విద్యార్థులు పాల్గొన్నారు.

## దేశ హితం కోసం కృషి చేయాలి..!

చంద్రగిరి, ఆగస్టు 15 ప్రభాతవార్త: ప్రతి ఒక్కరూ దేశ హితం కోసం కృషి చేయాలని ప్రిన్సిపాల్ షేక్ ముబారక్ జాన్ అన్నారు. తొండవాడ, హీరా ఉర్దూ స్కూల్లో శుక్రవారం స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఇందులో భాగంగా జాతీయ పతాకాన్ని ఎగురవేసి గౌరవ వందనం చేశారు. అనంతరం ఆమె మాట్లాడుతూ ప్రతి ఒక్కరూ దేశ హితం కోసం కృషి చేయాలన్నారు.



విద్య మీ ఉజ్వల భవిష్యత్తుకు పునాది కాగలదన్నారు. జాతీయ భావాన్ని పెంపొందించుకుని దేశ పురోభివృద్ధిలో భాగస్వాములు కావాలన్నారు. స్వాతంత్ర్య దినోత్సవాన్ని పురస్కరించుకుని శుక్రవారం ప్రభుత్వ కార్యాలయాలు, పాఠశాలలో జాతీయ పతాకాన్ని ఎగురవేసి గౌరవ వందనం చేశారు. రెవెన్యూ కార్యాలయంలో తహశీల్దార్ శివరామసుబ్బయ్య, పంచాయతీ కార్యాలయంలో సర్పంచ్ ముద్దికుప్పం రూపరామమూర్తి, ఎంపిడిఓ కార్యాలయంలో ఎంపిపి మావిళిరెడ్డిగారి హేమేంద్రకుమార్ రెడ్డి, పోలీస్ స్టేషన్‌లో సిఐ ఇమ్రాన్, ఎంఆర్‌సిలో ఎంఈఓ శ్రీవరం లలితకుమారి, సబ్ రిజిస్ట్రార్ కార్యాలయంలో సబ్ రిజిస్ట్రార్ కొండారెడ్డి, ఏరియా ఆసుపత్రిలో సూపరింటెండెంట్ డాక్టర్ అరుణ, పాఠశాలలో ప్రధానోపాధాయులు, జాతీయ పతాకాన్ని ఎగురవేసి గౌరవ వందనం చేశారు. ఈ కార్యక్రమంలో డిప్యూటీ తహశీల్దార్ దివాకర్, సర్వేయర్ సురేష్‌బాబు, హీరా మేనేజర్ అబ్దుల్ అజీజ్, హెచ్ఎంలు వెంకటరమణరెడ్డి,శారద, ఎస్ఐ అనిత, ఎంపిడిఓ వెంకటరత్నం, ఏఓ కుమార్, తదితరులు పాల్గొన్నారు.

## వాడవాడలా స్వాతంత్ర్యం దినోత్సవ వేడుకలు



**చంద్రగిరి, ఆగస్టు 15 ప్రభాతవార్త:** వాడవాడలా 79వ స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలను ఘనంగా నిర్వహిం చారు. రెవెన్యూ కార్యాలయంలో తహశీల్దార్ మధుసూ దన్ రావు, ఎంపిడిఓ కార్యాలయంలో ఎంపిపి ఏవి బ్రహ్మానంద రెడ్డి, జడ్పీటిసి ఢిల్లీరాణి భానుకుమార్ రెడ్డి, ఇన్‌చార్జ్ ఎంపిడిఓ చంద్రశేఖర్ రెడ్డి, సింగిల్‌విండో కార్యాలయంలో సింగిల్‌విండో అధ్యక్షుడు జనార్ధన్ చౌదరి, టిడిపి మండల అధ్యక్షుడు తిరుమల రెడ్డి, పోలీస్ స్టేషన్‌లో ఏఎస్ఐ ఈశ్వరయ్య, ఎంఈఓ కార్యాలయంలో ఎంఈఓలు మార్కొండయ్య నాయుడు, జయవేలు, ఆయా పాఠశాలలో ఏఎంసి చైర్మన్లు, ప్రధానోపాధ్యాయులు పతాకావిష్కరణ గావించి, స్వీట్లు, చాకెట్లు పంచిపెట్టారు.

## ఉత్తమ ప్రతిభకు నగదు పురస్కారం

**చంద్రగిరి, ఆగస్టు 15 ప్రభాతవార్త:** పదవ తరగతి ఫలితాలలో అత్యుత్తమ ప్రతిభను కనబరిచిన మొదటి ముగ్గురు విద్యార్థులకు తొండవాడ మాజీ సర్పంచ్ తపసి సత్యనారాయణ రెడ్డి జ్ఞాపకార్థం టిడిపి నాయకుడు పులికంటి మోహన్ రెడ్డి శుక్రవారం నగదు పురస్కారాలు పంపిణీ చేశారు. తొండవాడ సర్పంచ్‌గా విశిష్ట సేవలందించిన తపసి తన కాలాంతరం సైతం సజీవంగా వుండాలనే సంకల్పంతో తపసి అల్లుడు టిడిపి నాయకుడు పులికంటి మోహన్‌రెడ్డి 2023-2024 నుండి తొండవాడ జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో మొదటి మూడు స్థానాలలో నిలిచిన విద్యార్థులకు రూ.10 వేలు నగదు ప్రోత్సాహక బహుమతిగా అందించాలని సంకల్పించారు. ఈ కార్యక్రమంలో ఎస్ఎంసి చైర్మన్ అయ్యప్ప, వైస్ చైర్మన్ రాజేశ్వరి, హెచ్ఎం భాస్కర్, మేడసాని హేమ శేఖర్, టిడిపి నాయకులు ఎస్.ఉమాపతి రెడ్డి, వి.రాఘవేంద్ర, ఎస్.విజయ భాస్కర్ రెడ్డి, కె.నందకుమార్, ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.

## బార్లు కోసం టెండర్లలో పాల్గోనబోం



**తిరుపతి, ఆగస్టు 15ప్రభాతవార్త:** ప్రభుత్వం నూతనంగా తీసుకువచ్చిన మద్యం బార్ల విధానం అమలువల్ల బార్లు ఏర్పాటుచేసుకునే వ్యాపారులు తీవ్రంగా నష్టపోవడం తప్పదని పలువురు వ్యాపారులు ఆందోళన వ్యక్తం చేశారు. ఎంఆర్‌పి ధరలపై అధిక ధరకు విక్రయిస్తేనే బార్లు నడపడానికి వీలవుతుందని అన్నారు. నూతన మద్యం పాలసీతో మద్యంషాపులకు అనుబంధంగా పర్మిట్ రూమ్‌లు ఇవ్వడంతో బార్ల వ్యాపారం పడిపోతుందన్నారు. ఎవరూ కూడా బార్లకు దరఖాస్తులు వేయకూడదని నిర్ణయించారు .టెండర్లను బాయ్‌కాట్ చేయాలని శుక్రవారం తిరుపతిలో జరిగిన బార్ల యజమానుల సంఘం తీర్మానించారు.

## బిజెపి కార్యాలయంలో జెండా పండుగ



**తిరుపతి, ఆగస్టు 15ప్రభాతవార్త:** 79వ స్వాతంత్ర్యదినోత్సవ వేడుకలను తిరుపతి జిల్లా బిజెపి కార్యాలయంలో జరుపుకున్నారు. ఉదయం జిల్లా అధ్యక్షుడు సామంచి శ్రీనివాస్, పార్టీ నేతలు చంద్రారెడ్డి, గుండాలగోపీనాధరెడ్డితో కలసి జెండాను ఆవిష్కరించారు. స్వీట్లు పంచిపెట్టారు

## స్వర్ణ శ్రీకాళహస్తి సాధనకు అధికారులు సహకరించాలి: ఎంఎల్ఏ



**శ్రీకాళహస్తి, ఆగస్టు 15 ప్రభాతవార్త:** శ్రీకాళహస్తి పుణ్యక్షేత్రాన్ని స్వర్ణ కాళహస్తిగా తీర్చి దిద్దుటకు అధికారులు సహాకరించాలని శాసనసభ్యుడు సుధీర్‌రెడ్డి పిలుపు నిచ్చారు.79వ స్వాతంత్ర్యదినోత్సవం సందర్భంగా ఆర్‌డిఓ కార్యాలయంలో పతాకావిష్కరణను ఏర్పాటు చేసారు. ఈ సందర్భంగా ఎంఎల్ఏకు ఘనస్వాగతం పలికారు. వందన స్వీకారం చేసిన ఎంఎల్ఏ జాతీయ జెండాను ఆవిష్కరించారు. శ్రీకాళహస్తిని ఆధ్యాత్మిక పర్యాటక ఎలక్ట్రానిక్ హాబ్‌గా తీర్చిదిద్దుటకు అధికారుల సహాకారం ఎంత పొగిడినా తక్కువే అన్నారు. ఈ సందర్భంగా ఆర్‌డిఓ మాట్లాడుతూ శ్రీకాళహస్తి అన్ని రంగాల్లో అభివృద్ధి చెందుటకు అన్ని అవకాశాలు ఉన్నాయన్నారు. ఈ సందర్భంగా ప్రతిభ చూపిన పలువురు ఉద్యోగులకు ప్రసంసా పత్రాలను అందించారు. ఎంఎల్ఏ సుధీర్‌రెడ్డిని ఆర్‌డిఓ సారథ్యంలో సత్కరించారు.మార్కెటింగ్ కమిటి మాజీ చైర్మెన్ రంగినేని చెంచయ్య నాయుడు,గాలి చలపతి నాయుడు,మునిరాజానాయుడు, తహశీల్దార్లు జనార్థన్‌రాజు పాల్గొన్నారు.

## సంక్షేమానికి బదులు శాపాలను కొని తెచ్చుకుంటున్నాం



**శ్రీకాళహస్తి, ఆగస్టు 15 ప్రభాతవార్త:** మనం స్మరించే మంత్రాలు,ప్రార్థనలు సంక్షేమాన్ని కోరుకోవాలి. కానీ మనం చదివే మంత్రాలు సంక్షేమానికి బదులు శాపాలను కొని తెచ్చుకుంటున్నామని హాఫీజే ఖుర్ ఆన్ రేహన్ సాహెబ్ అన్నారు. శుక్రవారం జామియా మస్‌జిద్‌లో ప్రత్యేక ప్రార్థనల తరువాత ఆయన నమాజు ఆచరించే విధానాలపై అవగాహన కల్పించారు. సూరాలకు ఎనలేని శక్తి ఉందని,అయితే మనం చదివే టప్పుటు జాగ్రత్తగా పఠించాలన్నారు. లేకుంటే అర్థాలు మారి పోతాయన్నారు.

## కాశీనాధునికి ప్రత్యేకాలంకారం



శ్రీకాళహస్తి,ఆగస్టు 15 ప్రభాతవార్త : శ్రీకాళహస్తీశ్వరాలయానికి అనుబంధంగా ఉన్న కాశీవిశ్వనాధుని సమేత అన్నపూర్ణేశ్వరి ఆలయంలో శ్రావణ శుక్రవారం సందర్భంగా ప్రత్యేక అలంకారాలు జరిపారు. శ్రీకాళహస్తీశ్వరాలయానికి వచ్చే భక్తులు బిక్షాల గాలిగోపురం నుంచి ప్రవేశించిన వెంటనే కుడివైపు కాశీవిశ్వనాదుని ఆలయం శ్రావణ శుక్రవారం సందర్భంగా స్వామి వారికి ప్రత్యేకంగా తెప్పించిన పూలతో ముస్తాబు చేసి పూజించారు.

## చక్రవర్తికి ప్రత్యేక అవార్డు



**శ్రీకాళహస్తి, ఆగస్టు 15 ప్రభాతవార్త:** శ్రీకాళహస్తి వన్‌టౌన్ పోలీసు స్టేషన్‌లో ఎఎస్ఐగా పని చేస్తూ ఉత్తమ సేవలందించిన ఎఎస్ఐకు పంద్రాగస్టు అవార్డు వరించింది. సాధారణంగా ఆగస్టు 15 స్వాతంత్ర్య దినోత్సవం సందర్భంగా ఉత్తమ సేవలందించిన ఉద్యోగులకుఅ వార్డులు అందించటం ఆనవాయితి. ఈ నేపధ్యంలో శుక్రవారం జిల్లా కలెక్టర్ కార్యాలయంలో ఏర్పాటు ,చేసిన అవార్డుల ప్రదానోత్సవం కార్యక్రమాల్లో చక్రవర్తికి రాష్ట్ర దేవాదాయశాఖ మంత్రి ఆనం రామ్‌నారాయణరెడ్డి అవార్డును అందించారు. ఈ సభలో కలెక్టర్ డాక్టర్ ఎస్ వెంకటేశ్వరన్ కూడా ఉన్నారు.

## బిపి ఆగ్రహారంలో రెండు ఇళ్ళలో చోరీ



**శ్రీకాళహస్తి, ఆగస్టు 15 ప్రభాతవార్త :** శ్రీకాళహస్తిలో గుర్తుతెలియని వ్యక్తులు ముసుగులు ధరించి చోరీలకు పాల్పడుతున్నట్లు మరో సంఘటన చోటు చేసుకుంది. పట్టణంలోని బిపి అగ్రహారంలో గురువారం రాత్రి ఇద్దరు ముసుగులు ధరించి, చేతులకు మాస్కులు ధరించి వ్యక్తులు చోరీలకు పాల్పడినట్లు సిసి కెమెరాలు సాక్ష్యం చెబుతున్నాయి. ఈ సంఘటనకు సంబంధించి టౌన్ సిఐ డి.గోపి మాట్లాడుతూ నిందితులను పట్టుకోవటానికి టీంను ఏర్పాటు చేసినట్లు వివరించారు. బిపి అగ్రహారంలో హరి అనే వ్యక్తి కుటుంబంతో ఊరికి వెళ్ళి ఉండగా ఇంటికితాళాలు తగిలించి ఉండటంతో గుర్తించిన దొంగలు టార్గెట్ చేసినట్లు సమాచారం. ఇంటి బీగాలు పగుల గొట్టి బీరువాలోని మూడు సవర్ల బంగారున గలను తీసుకెళ్ళినట్లు పిర్యాదు చేసినట్లు వివరించారు. మరో ఇంటిలో కూడా ప్రయత్నించారని కానీ అక్కడ ఎలాంటి చోరి జరగలేదన్నారు. రాత్రి వేళల్లో గస్తీ పెంచామని సిఐ గోపి తెలిపారు.

## వాడ వాడల్లో రెప రెప లాడిన త్రివర్ణపతాకం



**శ్రీకాళహస్తి, ఆగస్టు 15 ప్రభాతవార్త :** శ్రీకాళహస్తి మున్సిపల్ కార్యాలయంలో నూతనంగా బాధ్యతలు స్వీకరించిన కమిషనర్ భవాని ప్రసాద్ జాతీయ జెండాను ఎగురవేసారు. సిబ్బంది వందన స్వీకారం చేసారు. కమిషనర్ భవానీ ప్రసాద్‌మాట్లాడుతూ మనం మన బాధ్యతలను సక్రమంగా జవాబుదారితనంతో నిర్వర్తిస్తే ప్రభుత్వానికి మంచి పేరు వస్తుందన్నారు. కాగా పలు చోట్ల టూ టౌన్ సిఐ నాగార్జున్‌రెడ్డి జాతీయ జెండాను ఎగురవేసి వందన స్వీకారం చేసారు. వన్‌టౌన్ సిఐ డి.గోపి టౌన్ స్టేషన్‌లో జెండా ఎగురవేసి పిల్లలకు మిఠాయిలు పంచిపెట్టారు. కాగా బుచ్చినాయుడు కండ్రిగ సిఐ తిమ్మయ్య గిరిజన గురుకులంలో జెండాను ఎగురవేసారు. శ్రీకాళహస్తి ప్రెస్‌క్లబ్‌లో మాజీ కౌన్సిలర్, తెలుగుదేశం మీడియా ప్రతినిధి దుర్గాప్రసాద్, జాతీయ జెండాను ఎగుర వేసారు. ఏర్పేడు మండల కేంద్రంలోని రెవెన్యూ కార్యాలయం వద్ద తహశీల్దార్ భార్గవి జాతీయ జెండను ఎగుర వేసారు. శ్రీకాళహస్తి మండల పరిషత్ కార్యాలయం వద్ద జడ్‌పిటిసి వెంకటసుబ్బారెడ్డి జాతీయ జెండాను ఎగుర వేసి వందన స్వీకారం చేసారు. మండల అధ్యక్షుడు కృష్ణయాదవ్ పాల్గొన్నారు. రిపబ్లిక్‌క్లబ్ వద్ద అధ్యక్షుడు బిజె ప్రసాద్ సారధ్యంలో జాతీయ జెండాను ఎగురవేసారు.ఈ కార్యక్రమాల్లో తెలుగుదేశం నాయకులు కాసరం రమేష్, వాకచర్ల గుర్రప్పశెట్టి తదితరులు పాల్గొన్నారు. ఏర్పేడు మండలం పాపానాయుడుపేటలో ఎంజిఎం ట్రస్టు సారధ్యంలో పదవ తరగతితో అత్యధిక మార్కులు సాధించిన విద్యార్థులకు అర్జున్‌బాబు నగదు బహుమతులను అందించారు. జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో జాతీయ జెండాను ఎగుర వేసారు.కృష్ణప్ప మొదటి, తంబ్రా శ్రీనివాసులు పాల్గొన్నారు.

## ద స్కూల్‌లో స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలు



**శ్రీకాళహస్తి, ఆగస్టు 15 ప్రభాతవార్త:** పట్టణంలోని దస్కూల్‌లో 79వ స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలు కరస్పాండెంట్ జనార్ధన రావు జె.పవార్ ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రతి ఒక్కరు దేశభక్తి అలవరచుకోవాలని, సమరయోధులందరూ క్రమశిక్షణతో కూడిన జీవితాన్ని గడిపిప వారే అని అన్నారు. ద స్కూల్‌లో విద్యాప్రమాణాలే ప్రామాణికంగా దేశ భక్తిని ఆలవరచుకునే రీతిలో బోధన సాగుతుందన్నారు. హెచ్ఎం విశాల మాట్లాడుతూ దేశ స్వాతంత్ర్యం కోసం అనేకమంది దేశభక్తులు తమ జీవితాలను గుర్తుచేసుకోవాలన్నారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన సంప్రదాయ సాంస్కృతిక కార్యక్రమాలు తల్లిదండ్రులను ఆకట్టుకున్నాయి. అలాగే అలాగే పదవ తరగతిలో అత్యధిక మార్కులు సాధించిన ఎం.దయాకర్, (50 గ్రాములు) పి.గీర్వాణిలకు (20 గ్రాముల) వెండి పతకాలను అందించారు. ఈ సందర్భంగా కృష్ణాష్టమి వేడుకల్లో కృష్ణపరమాత్ముని మహిమలను వివరించారు.

## రక్త దాన శిబిరం



శ్రీకాళహస్తి,ఆగస్టు 15 ప్రభాతవార్త: పట్టణంలోని పానగల్ ఎన్‌టిఆర్ పార్కు సమీపంలో ఏరియా ఆసుపత్రి సిబ్బంది రక్తదాన శిబిరాన్ని నిర్వహించారు. శుక్రవారం ఏర్పాటు చేసిన రక్తదాన శిబిరాన్ని యువతరం సేవా సమితి ఏరాపటు చేయగా ఏరియా ఆసుపత్రి బ్లడ్‌బ్యాంక్ సిబ్బంది పాల్గొన్నారు. సుమారు 70 మందిచే రక్తాన్ని సేకరించారు. డాక్టర్ జి.మధు,లాబ్ టెక్నీషియన్లు సాజిద, జయబాలాజి,లక్ష్మణ్ సుభాష్,లు సహాకరించారు.ఈ శిబిరంకు ప్రజల నుంచి విశేష స్పందన వచ్చింది.

## గురువులను ఆదర్శంగా తీసుకోవాలి

**తిరుపతి కలెక్టరేట్, ఆగస్టు 15 ప్రభాతవార్త:**

చిన్ననాటి నుంచే విద్యార్థినీ, విద్యార్థులు గురువులను ఆదర్శంగా తీసుకోవాలని తిరుపతి పదవ అదనపు కోర్టు జడ్జి రామచంద్రుడు అన్నారు. స్థానిక టీటీడీ శ్రీ గోవిందరాజుల స్వామి హైస్కూల్‌లో శుక్రవారం పాఠశాల ప్రధానోపాధ్యాయులు చంద్రయ్య ఆధ్వర్యంలో అంగరంగ వైభవంగా జరిగాయి. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా జడ్జి రామచంద్రుడు, తుడా ఛైర్మన్ డాలర్ దివాకర్‌రెడ్డి,టీటీడీ డీఈవో వెంకట సునీల్, ఏపీఎస్ఆర్టీసీ ఎక్స్ అఫిషియల్ అడ్వకేట్ ఎన్.యోగానంద్ హాజరై స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలను గురించి వివరించారు. ఈ కార్యక్రమంలో విద్యార్థులు, ఉపాధ్యాయుల బృందం పాల్గొన్నారు.

# తిరుపతి డివిజన్

## ఎందరో స్వాతంత్ర్య సమరయోధుల త్యాగఫలమే: చిన్న లాలప్ప



**తిరుపతిరూరల్, ఆగస్టు15 ప్రభాతవార్త:** ఎందరో స్వాతంత్ర్య సమరయోధుల త్యాగ ఫలితంగానే దేశానికి స్వాతంత్ర్యం సిద్ధించిందని సహాయ కార్మిక కమిషనర్ చిన్నలాలప్ప తెలిపారు. తిరుపతి జిల్లా కార్మికశాఖ ఆధ్వర్యంలో శుక్రవారం 79వ స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలను ఘనంగా నిర్వహించారు. భవన నిర్మాణ రంగ కార్మికులను గుర్తించి, వారికి గుర్తింపు కార్డులు అందజేస్తామని తెలిపారు. కార్మిక శాఖలో అమలైతున్న సంక్షేమ పథకాలు కార్మికులందరికి అందేలా చూడాలన్నారు. ఈ కార్యక్రమంలో సహాయ కార్మిక అధికారులు ప్రవీణ్‌కుమార్, రంగనాథ్, హేమాచారి తదితరులు పాల్గొన్నారు.

రైతుబజారులో :రాయలచెరువు రోడ్డులో ఉన్న రైతు బజారులో శుక్రవారం స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలను ఘనంగా నిర్వహించారు. జాతీయ జెండాను ఆవిష్కరించి, జెండా వందనం గావించారు. ఏస్టేట్ ఆఫీసర్ అనిల్‌కుమార్, షాపు యజమానులు ముచ్చేలి సుబ్రమణ్యంరెడ్డి, ధర్మక్క, రాధిక పాల్గొన్నారు.

## ఎందరో మహానీయుల త్యాగఫలితమే : ఎంపిపి



**తిరుపతిరూరల్, ఆగస్టు15 ప్రభాతవార్త:** 79 సంవత్సరాలుగా ప్రశాంత వాతావరణంలో స్వేచ్ఛా వాయువులు పీల్చుతూ... జీవిస్తున్నామంటే...ఎందరో మహనీ యుల ప్రాణ త్యాగాల ఫలమేనని తిరుపతిరూరల్ మండలాధ్యక్షుడు మూలం చంద్రమోహన్‌రెడ్డి అన్నారు. స్వాతంత్ర్య స్ఫూర్తితో తిరుపతిరూరల్ మండల అభివృద్ధికి కృషి చేస్తానని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఎంపిడిఓ రామచంద్ర, జట్పిటిసి రత్నమ్మ, వైస్ ఎంపిపిలు విడుదల మాధవరెడ్డి, యశోధ, ఎంపిటిసి సభ్యులు జైకర్, సుధాకర్‌రెడ్డి, ఎంఇఓ రఫీ, ఏఓ రంగనాథ్ కార్యాలయ సిబ్బంది పాల్గొన్నారు.



## ఉత్తమ ఏపిఎంగా నాగేశ్వరరావు

**తిరుపతిరూరల్, ఆగస్టు15 ప్రభాతవార్త:** డిఆర్‌డిఎలో ఉత్తమ సేవలు అందించిన పత్తిపాటి నాగేశ్వరరావు ఉత్తమ ఏపిఎంగా ప్రసంశాపత్రాన్ని అందుకున్నారు. ఈ మేరకు శుక్రవారం తారకరామ స్టేడియంలో జరిగిన స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలలో జిల్లా కలెక్టర్ డాక్టర్ వెంకటేశ్వర్ చేతుల మీదగా అందుకున్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా ఎస్పీ హర్షవర్ధన్‌రాజు, కమీషనర్ మౌర్య తదితరులు ఉన్నారు.

## భాష్యంలో స్వాతంత్ర దినోత్సవ వేడుకలు



**తిరుపతి విద్య, ఆగస్టు 15 ప్రభాతవార్త:** స్థానిక వరదరాజ నగర్ శ్రీపురం కాలనీలో ఉన్న భాష్యం పాఠశాల నందు 79వ స్వాతంత్ర దినోత్సవ వేడుకలు జోనల్ ఇన్చార్జి లక్ష్మణ్ ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించడం జరిగింది.ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా ఎస్వీ మెడికల్ కాలేజ్ చెస్ట్ డిపార్ట్మెంట్ ఆఫ్ పలమనాలజీ డాక్టర్ ఎస్ సుబ్బారావు ఇచ్చేశారు. దేశానికి త్యాగమూర్తులు చేసిన సేవలు,త్యాగాలు మరువలేనివన్నారు. ఈ కార్యక్రమంలో ప్రిన్సిపాల్ బాలాజీ, లిటిల్ చాంప్స్ ఇన్చార్జి లావణ్య, ఉపాధ్యాయులు,ఉపాధ్యాయయేతర సిబ్బంది, తల్లిదండ్రుల, విద్యార్థులు పాల్గొన్నారు.

## కస్తూర్బా గాంధీ కేంద్ర ట్రస్ట్ ఆధ్వర్యంలో వేడుకలు



**తిరుపతి విద్య, ఆగస్టు 15 ప్రభాతవార్త:** స్థానిక గాంధీ రోడ్ లోని కస్తూర్బా గాంధీ కేంద్ర ట్రస్ట్ చైర్మన్ డాక్టర్ పి.సి. రాయులు ఆధ్వర్యంలో 79వ స్వతంత్ర దినోత్సవ వేడుకలు శుక్రవారం ఘనంగా నిర్వహించారు. మొదటిగా గాంధీ చిత్రపటానికి పూలమాలవేసి అనంతరం జాతీయ పతాకాన్ని ఆవిష్కరించారు.ఈ సందర్భంగా పిసి రాయల్ మాట్లాడుతూ ఆనాటి నాయకుల త్యాగాల ఫలితంగా మనకు స్వతంత్రం వచ్చిందని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో బిజెపి తిరుపతి జిల్లా అధ్యక్షులు సామాజిక శ్రీనివాస్,మధుసూదన్ రెడ్డి,ఉదయగిరి కృష్ణమూర్తి, సుబ్రహ్మణ్యం రెడ్డి,ఉమాపతి నాయుడు పాల్గొన్నారు.

## ప్రగతి యువత చేతుల్లోనే : డాక్టర్ తిప్పారెడ్డి



**తిరుపతి విద, ఆగస్టు 15 ప్రభాతవార్త:** తిరుపతిలోని డాక్టర్ బిఆర్ అంబేద్కర్ గ్లోబల్ లా కళాశాలలో 79వ స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలు ఘనంగా నిర్వహించారు ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా కళాశాల చైర్మన్ డాక్టర్ రామసాని తిప్పారెడ్డి పాల్గొని జాతీయ పతాకాన్ని ఎగుర వేశారు. భిన్నత్వంలో ఏకత్వంతో,వసుధైక కుటుంబ భావనలో ప్రపంచదేశాలకు మార్గదర్శిగా వుందన్నారు. ఈ వేడుకల్లో చైర్మన్ డాక్టర్ తిప్పారెడ్డి,ప్రిన్సిపాల్ డాక్టర్ బిజయ కుమార్ బెహరా, సెక్రెటరీ లక్ష్మీ ప్రశస్త,లా కళాశాల విద్యార్థులు,అధ్యాపకులు పాల్గొన్నారు.

## అంగన్‌వాడీ కేంద్రానికి కుర్చీల వితరణ

**కేవీబీ పురం, ఆగస్టు 15 ప్రభాతవార్త:** కేవీబీ పురం మండలంలోని సదాశివపురం గ్రామంలోని అంగన్‌వాడీ కేంద్రంలోని చిన్నారులకు తిరుపతి జిల్లా వడ్డెర హక్కుల పరిరక్షణ సమితి యూత్ అధ్యక్షుడు వేమల నవీన్ తన కుమారుడు శ్రీరామ్ జన్మదినాన్ని పురస్కరించుకుని, చిన్నారుల సౌకర్యార్థం కుర్చీలను విరాళంగా అందించారు. కార్యక్రమంలో గ్రామ పెద్దలు, స్థానిక యువత, మహిళలు పాల్గొన్నారు.

## కేవీబీపురంలో స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలు



**కేవీబీ పురం, ఆగస్టు 15 ప్రభాతవార్త:** కేవీబీ పురం ఎంపీడీవో కార్యాలయంలో ఎంపీపీ మునిలక్ష్మి నందకుమార్, పోలీస్‌స్టేషన్‌లో ఎస్ఐ, ప్రభుత్వ పాఠశాలల్లో, ప్రైవేటు పాఠశాలలో జాతీయ పతాకాన్ని ఎగురవేశారు. అలాగే భారత్ గ్యాస్ కంపెనీలో కంపెనీ అధినేత తెరని ధనంజయులురెడ్డి, మోహన్‌నాయుడు, కిష్టయ్య, లత, లోకనాథరెడ్డి తదితరులు మిత్ర బృందంతో జాతీయ జెండాను ఎగురవేశారు.

## చిగురువాడలో స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలు



**తిరుపతిరూరల్, ఆగస్టు15 ప్రభాతవార్త:** 79వ స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలను శుక్రవారం తిరుపతిరూరల్ చిగురువాడ గ్రామ పంచాయతీలో గ్రామ సర్పంచ్ ముచ్చేలి ప్రదీప్‌కుమార్‌రెడ్డి ఆధ్వర్యంలో జాతీయ జెండాను ఆవిష్కరించారు. సమరయోధుల ప్రాణత్యాగ ఫలంగానే మనకు స్వాతంత్ర్యం సిద్ధించిందన్నారు. ఈ కార్యక్రమంలో పంచాయతీ కార్యధర్శి ముత్యాల లక్ష్మీదేవి, వార్డు సభ్యులు చెంగల్రాయులు, ముచ్చేలి కిరణ్‌కుమార్‌రెడ్డి, కె.సి.పేట సర్పంచ్ పినాకిపాణి పిపాసి, టిడిపి నాయకులు క్రిష్ణమూర్తిరెడ్డి, మురళి, వార్తాల శ్రీనివాస్, వార్తాల శివా యాదవ్ తదితరులు పాల్గొన్నారు.

## దుర్గసముద్రంలో స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలు



**తిరుపతిరూరల్, ఆగష్టు15 ప్రభాతవార్త:** తిరుపతిరూరల్ దుర్గసముద్రం గ్రామ పంచాయతీలో స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలు శుక్రవారం సచివాలయ ఆవరణలో తిరుచానూరు మార్కెట్ కమిటీ చైర్మెన్ ఊరుబిండి మౌనిక మునిశేఖర్ ఆధ్వర్యంలో జాతీయ జెండాను అవిష్కరించారు. ఈ కార్యక్రమంలో పంచాయతీ కార్యధర్శి మనోజ్ఞ, ఎంపిటిసి మునిరెడ్డి, ప్రహ్లాదరెడ్డి, రవి, శంకర్ తదితరులు పాల్గొన్నారు.

## పద్మావతి పరిచయ వేదికను విజయవంతం చేయండి



**తిరుపతి హెల్త్, ఆగస్టు 15 ప్రభాతవార్త :** రాయల్ బలిజ సంక్షేమ సంఘం అధ్యక్షులు సుబ్రమణ్యం, బీఎంఎస్ సంఘం జిల్లా అధ్యక్షులు ఆకుల సుబ్రమణ్యం సతీష్ కుమార్ ఆధ్వర్యంలో ఈనెల 17వ తేదిన స్థానిక గాంధీరోడ్డు ఏజీకే బిల్డింగ్‌లో పద్మావతి పరిచయ వేదిక నిర్వహించనున్నట్లు సంఘం అధ్యక్షులు సుబ్రమణ్యం తెలియజేశారు. తిరుపతి ప్రెస్‌క్లబ్‌లో శుక్రవారం ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో సుబ్రమణ్యం మాట్లాడారు. తెలంగాణ,ఏపీ ఉమ్మడి రాష్ట్రాలు,ఆయా జిల్లా నలుమూలల్లో ఉన్న బలిజ కుటుంబాలకు చెందిన అమ్మాయిలు, అబ్బాయిలకు ఈ వేదిక ద్వారా పరిచయం చేసుకుని పెళ్ళి సంబంధాలను కుదుర్చుకోవచ్చునన్నారు. వివరాలకు 8712233082ను సంప్రదించాలన్నారు.

## శ్రీకాళహస్తీశ్వరాలయంలో స్వాతంత్ర్య దినోత్సవం



**శ్రీకాళహస్తి, ఆగస్టు 15 ప్రభాతవార్త:** స్వాతంత్ర్యదినోత్సవం సందర్భంగా శుక్రవారం శ్రీకాళహస్తీశ్వరాలయ పరిపాలనా భవనాల వద్ద ఆలయ ఇఓ డి.బాపిరెడ్డి సారధ్యంలో వేడుకలను ఏర్పాటు చేసారు.ఆలయ పౌరోహితులు అర్థగిరి స్వామి పూజలతో కార్యక్రమాల్ని ఏర్పాటు చేసారు. ఈ కార్యక్రమాల్లో ఆలయ ప్రధానార్చకులు కరుణాకర్ గురుకుల్,ఆలయ డెప్యూటీ ఇఓ ఎన్ ఆర్ కృష్ణారెడ్డి, ఎఇఓలు మోహన్,విద్యాసాగ ర్‌రెడ్డి,హేమామాలిని,ఇఇ మురళీధర్‌రెడ్డి, డిఇఇ శ్రీనివాసులురెడ్డి, ఇన్స్పెక్టర్లు వెంకటస్వామి సుదర్శనం నాయుడు, సూపరింటెండెంట్ నాగభూషణం యాదవ్, శ్రీహరి,కృష్ణారెడ్డి తదితరులు పాల్గొన్నారు.

# మహనీయుల త్యాగాలు చిరస్మరణీయం

**-ఎన్‌బికేఆర్ డైరెక్టర్ విజయకుమూర్ రెడ్డి**



కోట, ఆగస్టు 15 ప్రభాతవార్త: దేశం కోసం పోరాడిన మహనీయుల త్యాగాలు చిరస్మరణీ యమని ఎన్‌బికెఆర్ ఐఎస్‌టి డైరెక్టర్ డాక్టర్ వి.విజయకుమార్‌రెడ్డి అన్నారు. స్వాతంత్ర్య దినోత్సవాన్ని పురస్కరిం చుకుని శుక్రవారం కోట మండలం విద్యానగర్‌లోని ఎన్‌బికెఆర్ ఐఎస్‌టిలోని క్రీడా మైదానంలో ఆయన ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. ముందుగా ఎన్‌సిసి క్యాడెట్ల నుంచి గౌరవవందనం స్వీకరించారు. అనం తరం మువ్వన్నెల జెండాను ఆవిష్కరించారు. దేశ సమగ్రకు, సార్వభౌమత్వానికి భంగం కలగకుండా అందరూ ఒకేతాటిపై ఉండటం మన బాధ్యతగా పేర్కొన్నారు. నుదుట సింధూరం చూసి కాల్చి చంపేసిన ఉగ్రవాదులను తుదముట్టించి, వారిని పెంచి పోషిస్తున్న ముష్కరులను అన్ని విధాలుగా కట్టడి చేసే శక్తి సమర్థ్యాలు మనకు ఉన్నాయన్నారు. ప్రధాని మోడీ నాయకత్వ ంలో రక్షణ పరంగానే కాదు, ఆర్థికంగా మనం పటిష్ట స్థితిలో ఉన్నామని చెప్పారు. అనంతరం విద్యార్థుల నృత్యాలు ఆకట్టుకున్నాయి. కళాశాల ప్రాంగణం నుంచి గాంధీ బొమ్మ సెంటర్ వరకు ర్యాలీ నిర్వహించారు. ఈకార్యక్రమంలో ఎన్‌సిసి ఆఫీసర్లు, మాదవయ్య, మల్లిఖార్జున్ రెడ్డిలు పాల్గొన్నారు. కోటలోని తహశీల్దార్ కార్యాలయంలో తహశీల్దార్ కె.జయజయ రావు, ఎంపిడిఓ కార్యాలయంలో ఎంపిడిఓ కె.వేణు, పోలీసుస్టేషన్‌లో ఎస్‌ఐ పవన్‌కుమార్, ఎంఇఓ కార్యాలయంలో ఎంఇఓ మస్తానయ్యలు మువ్వన్నెల జెండాను ఆవిష్కరించారు.

## మహిళలకు ఉచిత ప్రయాణం బస్సు ప్రారంభం



సూళ్లూరుపేట, ఆగస్టు 15 ప్రభాతవార్త: మహిళలకు ఉచిత ప్రయాణ సౌకర్యాన్ని స్త్రీశక్తి పేరుతో స్వాతంత్ర్య దినోత్సవ కానుకగా ఈ పథకాన్ని సూళ్లూరుపేట ఎమ్మెల్యే నెలవల విజయశ్రీ ఆర్టీసీ బస్టాండు వద్ద ప్రత్యేక బస్సుకు పచ్చజెండా ఊపి లాంఛనంగా ప్రారంభించారు. ఎమ్మెల్యే మాట్లాడుతూ కూటమి ప్రభుత్వం అటు అభివృద్ధి పనులు చేయడమే కాకుండా ప్రజలకు ఇచ్చిన హామీలు నెరవేర్చడంలో ముందంజలో ఉందన్నారు. ఈ కార్యక్రమంలో టిడిపి నేతలు తిరుమూరు సుధాకర్‌రెడ్డి, ఆకుతోట రమేష్, ఎజి కిషోర్, దంతాల రవి, చెన్నం శ్రీనివాసులు, సేట్ రాజా, పర్వతరెడ్డి చంద్రారెడ్డి, ఆలీభాయ్, తిరుమల రావు, డిపో మేనేజర్ మునిరాజా తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా స్వాతంత్ర దినోత్సవ వేడుకలు



బాలాయపల్లి, ఆగస్టు 15, ప్రభాతవార్త మండలంలోని తహసిల్దార్, ఎంపీడీవో కార్యాలయం, పోలీస్ స్టేషన్, గ్రామ సచివా లయాలలో 79వ స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలు ఘనంగా జరిగాయి. తహశీల్దార్ కార్యాలయంలో ఎమ్మార్వో విజయలక్ష్మి, ఎంపీడీవో కార్యాలయంలో ఎంపీపీ గూడూరు భాస్కర రెడ్డి, వెంగమాబాపురం ప్రభుత్వ జూనియర్ కళాశాలలో ప్రిన్సిపాల్ కరుణ కుమారిలు త్రివర్ణ పతాకాన్ని ఆవిష్కరించి గౌరవ వందనం చేశారు. స్వాతంత్ర్య సమర యోధుల త్యాగాల ఫలితమే నేటి స్వేచ్ఛ భారతామని ఎంపీపీ గూడూరు భాస్కర రెడ్డి అన్నారు. బాలాయపల్లి పోలీస్ స్టేషన్ లో ఎస్సై కామినేని గోపి, ఎస్సీ బాలికల హాస్టల్ లో మేట్రిన్ చెంచమ్మ, వెంగమాంబ పురం బీసీ హాస్టల్ వార్డెన్ పి శ్రీనివాసులు, జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో హెచ్ఎం సుమతి, బాలాయపల్లి ఉన్నత పాఠశాలలో హెచ్ఎం భారతి, వరసిద్ధి వినాయక ఇంగ్లీష్ మీడియం పాఠశాలలో కరస్పాండెంట్ వై.శంకరమ్మ, గ్రామ సచివాలయాలలో ఇంకా పలుచోట్ల మువ్వన్నెల జెండాను ఆవిష్కరించి గౌరవ వందనం చేశారు. స్వతంత్రం కోసం గాంధీజీ, నెహ్రూ, అల్లూరి సీతారామరాజు వంటి మహాత్ములు పోరాడారని ఎమ్మార్వో విజయలక్ష్మి అన్నారు. ఈ వేడుకల్లో సర్పంచ్ లు దట్టం అంజలి, ఎంపిడిఓ డి.జె.వినీల్ కుమార్, మండల పార్టీ అధ్యక్షులు రావి మస్తాన్ నాయుడు, క్లస్టర్ ఇంచార్జి రావి సత్యం నాయుడు, రెవిన్యూ సిబ్బంది, పంచాయతీ కార్యదర్సులు, సచివాలయ సిబ్బంది లు పాల్గొన్నారు.

## అవార్డు అందుకున్న నవజీవన్ స్వచ్ఛంద సంస్థ



బాలాయపల్లి, ఆగస్టు 15 ప్రభాతవార్త: ఉత్తమ సేవలందించినందుకు నవజీవన్ సేవా సంస్థకు స్వతంత్ర దినోత్సవం సందర్భంగా ఉత్తమ అవార్డును అందజేశారు. రాష్ట్ర పురపాలక శాఖ మంత్రి డాక్టర్ పొంగూరు నారాయణ సమస్త అధ్యక్షులు సహదేవ య్యకు ప్రశంస పత్రము బహుకరించారు. నవజీవన్ స్వచ్ఛంద సేవ సంస్థ ద్వారా పలుసేవ కార్యక్రమా లను సహదేవయ నిర్వహిస్తున్నారు. ఇందుకోసం ప్రభుత్వం సేవలను గుర్తించి అవార్డును భాగ్యరించారు.

## ఘనంగా స్వాతంత్ర దినోత్సవ వేడుకలు



బాలాయపల్లి, ఆగస్టు 15 ప్రభాతవార్త: మండల కేంద్రమైన బాలాయపల్లి వరసిద్ధి వినాయక ఇంగ్లీష్ మీడియం పాఠశాలలో స్వాతంత్ర దినోత్స వ వేడుకలు ఘనంగా జరిగాయి. త్రివర్ణ పతా కాన్ని వై.శంకరమ్మ ఆవిష్కరించి గౌరవ వందనం చేశారు. ప్రిన్సిపాల్ జయలక్ష్మి స్వాతంత్ర్య దినోత్సవ ఘనతను చాటి చెప్పారు. చిన్నారులు జాతీయ గీతాలు ఆలపించారు. ఈ వేడుకల్లో ఉపాధ్యాయులు, తల్లిదండ్రులు, విద్యార్థులు పాల్గొన్నారు.

## ఉత్తమ అవార్డు అందుకున్న కెవికె శాస్త్రవేత్త



బాలాయపల్లి, ఆగస్టు 15 ప్రభాతవార్త : కృషి విజ్ఞాన కేంద్రం శాస్త్రవేత్త డాక్టర్ విజయశ్రీ జిల్లా కలెక్టర్ చేతుల మీదుగా ఉత్తమ అవార్డును తీసుకున్నారు. శాస్త్రవేత్త విజ యశ్రీ సేవలకు గుర్తింపుగా ప్రభుత్వం ఉత్తమ అవార్డును అందజేశారు.తన వంతుసేవలుఅందిస్తాననిఆమె తెలిపారు.

## ఘనంగా స్వాతంత్ర దినోత్సవ వేడుకలు



వాకాడు, ఆగస్టు 15 ప్రభాతవార్త: స్వాతంత్ర దినోత్సవ వేడుకలు మండల పరిషత్ కార్యాలయంలోని ఎంపీడీవో శ్రీనివాసులు జెండాను ఎగరవేశారు. అదేవిధంగా తహశీల్దా ర్ కార్యాలయం, పోలీస్ స్టేషన్, ఎక్సైజ్ ప్రొహిబిషన్ కార్యాలయం, ఎన్ఆర్ఈజీఎస్, వెలుగు, ప్రభుత్వ పాఠశా లలు, గ్రామ సచివాలయాలు, ప్రభుత్వా సుపత్రులలో ఆయా శాఖల అధికారులు జాతీయ జెండాను ఎగరవేసి పిల్లలకు చాక్లెట్లు పండ్లు పంచారు.

## ఘనంగా79వ స్వాతంత్ర దినోత్సవ వేడుకలు



చిల్లకూరు, ఆగస్టు 15 ప్రభాతవార్త : తహశీల్దార్ కార్యాలయంలో తహశీల్దార్ కే శ్రీనివాసులు ఆధ్వర్యంలో స్వాతంత్ర దినోత్సవ వేడుకలు ఘనంగా నిర్వహించారు. పోలీస్ స్టేషన్‌లో ఎస్సై సురేష్ బాబు ఆధ్వర్యంలో ఎంపీపీ తుపాకుల వెంకటరమణమ్మ ఆధ్వర్యంలో మండల పరిషత్ కార్యాలయం స్వాతంత్ర దినోత్సవ సందర్భంగా మూడు రంగుల జెండా ఎగరవేసి వందన సమర్పించారు.

## అలరించిన సైకత శిల్పం




చిల్లకూరు, ఆగస్టు 15 ప్రభాతవార్త: స్వాతంత్ర్య దినోత్సవాన్ని పురస్కరించుకొని ఏరూరు సాగర్ తీరంలో మంచాల సైకత శిల్పి సనత్ కుమార్ ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ బిన్న జాతులు, వివిధ కులాలు మతాలు ఉన్న భారత దేశంలో అందరూ జరుపుకొనే ఏకైక పండుగ స్వతంత్ర దినోత్సవం మేమంతా భారతీయులం అని సగర్వంగా చెప్పుకొనేలా ఏరూరులో ఐ లవ్ ఇండియా అనే సైకత శిల్పం చేయడం జరిగిందని సైకత శిల్పి సనత్ కుమార్ రెడ్డి తెలిపారు.

# గూడూరు డివిజన్

## ఊరూరా స్వాతంత్ర దినోత్సవ సంబరాలు



పెళ్లకూరు ఆగస్టు 15 ప్రభాతవార్త : మండలంలో స్వాతంత్ర దినోత్సవ సంబరాలను పోలీస్ స్టేషన్లో స్కూల్ పిల్లలతో కలిసి ఎస్సై నాగరాజు జాతీయ జెండాను ఎగురవేసి పిల్లలకు స్వీట్స్ పంచి స్వాతంత్ర దినోత్సవాన్ని జరుపుకున్నారు. మండల కార్యాలయాల్లో జరిగిన ఈ వేడుకల్లో ఎంపీడీవో ప్రమీలారాణి ఎమ్మార్వో హరికృష్ణ మరియు ఇతర అధికారులు పాల్గొన్నారు.

## ఉత్తమ తహసిల్దార్‌గా సిహెచ్ హరికృష్ణ



పెళ్లకూరు ఆగస్టు 15 ప్రభాతవార్త : మండలంలో మండల రెవెన్యూ అధికారిగా పనిచేస్తున్న సిహెచ్ హరికృష్ణకు తన విధి నిర్వాహణలో ఉత్తమ సేవలు అందించినందుకు గాను శుక్రవారం నాడు జరిగిన స్వాతంత్ర దినోత్సవ వేడుకలు సందర్భంగా తిరుపతి జిల్లా కలెక్టర్ సమక్షంలో ఆంధ్రప్రదేశ్ రెవెన్యూ శాఖ మంత్రివర్యులు ఆనం రామ నారాయణరెడ్డి చేతుల మీదుగా ఉత్తమ సేవకుడిగా ప్రశంసా పత్రాన్ని అందుకున్నారు.

## సూపర్ సిక్స్... సూపర్ హిట్ అయ్యింది : ఎమ్మెల్యే



కోట,ఆగస్టు, 15 ప్రభాతవార్త: సూపర్ సిక్స్ హామీల్లో భాగంగా కూటమి ప్రభుత్వం మరో కీలక హామీని నెరవేర్చిందని గూడూరు శాసన సభ్యులు డాక్టర్, పాశిం సునీల్ కుమూర్ చెప్పారు. శుక్రవారం రాత్రి వాకాడు డిపోకు చెందిన బస్సును ఆయన ప్రారంభించారు. అంతక ముందు గూడూరు నుంచి బస్సులో ఎమ్మెల్యే సునీల్ ప్రయాణించారు. మహిళా సాధికారిత కోసం డ్వాక్రా, మెప్మా సంఘులు ఏర్పాటు చేశామన్నారు ఆర్టీసీ కండక్టర్లు తొలుత మహిళలను తీసుకొంది కూడా తమ ప్రభుత్వమేనని చెప్పారు. ఈ కార్యక్రమంలో తహశీల్దార్, కె.జయజయరావు, డిపో మేనేజర్ పెంచలయ్య, మండల తెదేపా అధ్యక్షులు పలగాటి భాస్కర్ రెడ్డి, జీలిల్ ఆహ్మద్, నల్లపరెడ్డి వినోద్ కుమూర్ రెడ్డి, నెల్లూరు మోహన్ రెడ్డి, కోటీశ్వరరెడ్డి, మండల ప్రదాన కార్యదర్శి తిరుమల శెట్టి కోటీశ్వరరతావు, చెంగల్ రావు, సురేష్ ఎంపిటిసీలు దారా సురేష్, షంషద్దీన్,మట్టం శ్రావణిపాల్గొన్నారు.

## సంక్షేమ, అభివృద్ధి కార్యక్రమాలపై శకటాలు ప్రదర్శన

**- వ్యవసాయ శాఖ శకటానికి ఫస్ట్ ప్రైజ్**



చిత్తూరుహెల్త్, ఆగస్టు 15 ప్రభాతవార్త: జిల్లా పోలీసు శిక్షణా మైదానంలో శుక్రవారం జరిగిన 79వ స్వాతంత్ర్య దినోత్సవ వేడుకల్లో ప్రభుత్వం అమలు చేస్తున్న వివిధ సంక్షేమ, అభివృద్ధి కార్యక్రమాలపై ప్రభుత్వ శాఖలు శకటాలను సిద్ధం చేసి ప్రదర్శించారు. ఈ ప్రదర్శనలో ముందుగా ఎపి రాష్ట్ర విపత్తుల స్పందన, అగ్నిమాపక సేవల శాఖ ద్వారా మిస్ట్ బుల్లెట్, మిస్ట్ జీపు, ఐఆర్‌బి బోట్, రెస్క్యూ టెండర్ వాహన శకటాలను ప్రదర్శించారు. వ్యవసాయ శాఖ ప్రకృతి, సమీకృత వ్యవసాయ శకటం, జిల్లా వైద్య ఆరోగ్యశాఖ డిజిటల్ నెర్వ్ సెంటర్, 104 తల్లిబిడ్డ ఎక్స్‌ప్రెస్, 108, ఐసిటిసి శకటాలు, అటవీశాఖ శకటం, తల్లికి వందనం, సర్వేపల్లి రాధాకృష్ణన్ విద్యార్థి మిత్ర, మెగా పిటిఎంపై అవగాహన కల్పిస్తూ విద్యాశాఖ శకటాలను ప్రదర్శించింది. ఈ శకటాల ప్రదర్శనలో జిల్లా వ్యవసాయ శాఖ శకటానికి మొదటి బహుమతి, జిల్లా విద్యాశాఖ శకటానికి ద్వితీయ బహుమతి లభించింది. ఈ బహుమతులను రాష్ట్ర ఆరోగ్య, వైద్యవిద్యాశాఖ మంత్రి సత్యకుమార్ యాదవ్, ఎంపీ దగ్గుమళ్ళ ప్రసాదరావు, ఎమ్మెల్యే గురజాల జగన్మోహన్‌నాయుడు, కలెక్టర్ సుమిత్ కుమార్‌లు జిల్లా వ్యవసాయశాఖ జెడి మురళీకృష్ణ, జిల్లా విద్యాశాఖ అధికారి వరలక్ష్మీలకు అందజేశారు.

## ఘనంగా 79వ స్వాతంత్ర దినోత్సవ వేడుకలు





పుత్తూరు, ఆగస్టు 15 ప్రభాతవార్త : పట్టణంలోని పలు ప్రభుత్వ కార్యాలయాలు, స్కూళ్లు, కాలేజీల్లో 79వ స్వాతంత్ర దినోత్సవ వేడుకలు ఘనంగా నిర్వహించారు. స్థానిక ఆర్టీసి డిపో గ్యారేజ్‌లో ఎమ్మెల్యే గాలి భానుప్రకాశ్ జాతీయ జెండా ఎగురవేశారు. ఆయన మాట్లాడుతూ ఎందరో మహనీయుల త్యాగ ఫలితమే స్వాతంత్రమని పేర్కొన్నారు. స్థానిక మునిసిపల్ ఆఫీస్ ఆవరణలో శుక్రవారం జరిగిన 79వ స్వాతంత్ర దినోత్సవ వేడుకల్లో ఛైర్మన్ ఎ.హరి జాతీయ జెండా ఎగురవేశారు. కమిషనర్ ఎం.మంజునాథ్ గౌడ్ మాట్లాడుతూ స్వాతంత్ర సమరయోధులు సాధించిన స్వాతంత్రాన్ని ప్రజలంతా సద్వినియోగం చేసుకుని ఇతరుల పట్ల స్నేహభావం, మానవత్వంతో మెలుగుతూ ఐకమత్యంగా వుండాలని తెలిపారు. కార్యక్రమంలో వైస్ ఛైర్మన్లు డి.జయప్రకాశ్ (చిట్టి), డి.శంకర్ పలువురు కౌన్సిలర్లు, కోఆప్షన్ సభ్యులు, అధికార సిబ్బంది పాల్గొన్నారు. మెయిన్ స్కూల్లో టిడిపి పట్టణాధ్యక్షుడు గాలి జీవరత్నంనాయుడు జాతీయ జెండా ఎగురవేశారు. కార్యక్రమంలో టిడిపి నాయకులు విక్కీరాయల్, బి.ఆర్.మురళీకృష్ణ, జనసేన నాయకుడు కటికం నాగార్జున తదితరులు పాల్గొన్నారు.

## మేరా భారత్ మహాన్



రేణిగుంట ఆగస్టు 15 ప్రభాతవార్త : మేరా భారత్ మహాన్ అంటూ రేణిగుంట మండలం లోని వివిధ గ్రామాల్లో, పట్టణంలోని అనేక ప్రాంతాల్లో 79వ స్వాతంత్ర దినోత్సవ వేడుకలు శుక్రవారం ఘనంగా జరిగాయి. రేణిగుంట విమానాశ్రయంలో ఎయిర్పోర్ట్ డైరెక్టర్ భూమినాథన్ జాతీయ జెండా ఎగుర వేయగా ఎయిర్పోర్ట్ మేనేజర్లు మణి దీప్, సిఐఎస్ఎఫ్ అసిస్టెంట్ కమాండెంట్ అనురాగ్, జవాన్లు, ఫైర్ సర్వీస్ సిబ్బంది వివిధ విమాన సర్వీసుల అధికారులు సిబ్బ ంది పాల్గొన్నారు. రేణిగుంట తహసిల్దార్ కార్యాలయంలో తహసిల్దార్ చంద్రశేఖర్ రెడ్డి జెండా వందనం చేశారు. డీఎస్పీ కార్యాల యం వద్ద శ్రీనివాసరావు, అర్బన్ పోలీస్ స్టేషన్ వద్ద అర్బన్ సీఐ జయచంద్ర త్రివర్ణ పతాకాన్ని ఎగురవేగ ఎస్సై నాగరాజు, ట్రైనీ ఎస్ఐ స్వాతి పోలీస్ సిబ్బంది పాల్గొన్నారు. రూరల్ పోలీస్ స్టేషన్ వద్ద రూరల్ సీఐ మంజునాథరెడ్డిరెడ్డి త్రివర్ణ పతాక ఆవిష్కరణ చేయగా గాజులమండ్యం ఎస్సై సుధాకర్, సిబ్బంది ఆయనతో పాటు ఉన్నారు.ఎంపీడీవో కార్యాలయం వద్ద ఎంపీపీ హరిప్రసాద్ రెడ్డి, రేణిగుంట పంచాయతీ కార్యాలయంలో నాగేశం, ఐపీఎఫ్ కార్యాలయం వద్ద రైల్వే ప్రొటెక్షన్ ఫోర్స్ ఎస్సై శ్రీనిష్ త్రివర్ణ పతా కాలను ఎగురవేశారు. సి ఆర్ ఎస్ నందు చీఫ్ వర్క్ షాప్ మేనేజర్ దేవ సహాయం జెండా ఎగురవేశారు. రేణిగుంట మండలం గురవరాజు పల్లి పాఠశాలకు బిజెపి యువ నాయకులు రాజా రాయల్, టిడిపి నాయకులు సెవెన్ హిల్స్ రాము బీరువా వితరణ చేశారు. వెదళ్ళ చెరువు ఎస్టి కాలనీ ప్రాథమిక పాఠశాలలో ఆషా రాజు విద్యార్థులకు విద్యా సామాగ్రి పంపిణీ చేశారు.

## అంకితభావ ఉద్యోగులకు కృతజ్ఞతలు

**-టిటిడి అదనపు ఈఓ వెంకయ్యచౌదరి**



తిరుమల,ఆగస్ట్ 15ప్రభాతవార్తప్రతినిధి: ధార్మికసంస్థ టిటిడిలో భక్తులకు ఇతోదికంగా అంకితభావంతో సేవలంది స్తున్న ఉద్యోగుల సేవలను అభినందిస్తూ టిటిడి అదనపు ఈఓ చిరుమామిళ్ళ వెంకయ్యచౌదరి కృతజ్ఞతలు తెలిపారు. 79వ స్వాతంత్ర్యదినోత్సవాన శుక్రవారం ఉదయం గోకులం విశ్రాంతి భవనంలోని క్యాంపు కార్యాలయంలో జాతీయజెండాను ఎగురవేశారు. భక్తుల కోసం నిరంతరాయంగా కష్టపడి పనిచేస్తున్న ఉద్యోగులు,ఇదే స్ఫూర్తితో పనిచేస్తూ భక్తుల నుండి మన్ననలు చూరగొనాలని ఆయన సూచించారు. ఈ కార్యక్రమంలో టిటిడి సిఇ సత్యనారాయణ, డిప్యూటీ ఈఓలు రాజేంద్ర, వెంకటయ్య, సోమన్నారాయణ, విఎస్ఓ రామ్‌కుమార్, పిఆర్ఓ నీలిమ ,ఉద్యోగులు,భద్రత సిబ్బంది పాల్గొన్నారు.

## మాట ఆచరించటం ఒక్క బాబుకే సాధ్యం : ఎంఎల్ఏ సుధీర్‌రెడ్డి



శ్రీకాళహస్తి,ఆగస్టు 15 ప్రభాతవార్త : రాష్ట్ర ప్రభుత్వం ఎన్నికల ముందు ప్రకటించిన సూపర్‌సిక్స్ పథకంలో భాగంగా శుక్రవారం స్వాతంత్ర్య దినోత్స వం సందర్భంగా ఉచిత బస్సును శాసనసభ్యుడు బొజ్జల వెంకటసుధీర్‌రెడ్డి ప్రారంభిం చారు. బస్సులో తొలి మహిళలతో కలిసి శాసనసభ్యుడు పయని ంచారు. మహిళా శక్తిని సద్వినియోగం చేసుకుంటూ రాష్ట్రాన్ని ముందుకు తీసుకెళ్ళటానికి సిఎం చంద్ర బాబు నాయుడు పట్టుదలగా పని చేస్తున్నారన్నారు. మహిళలకు ఉచిత బస్సు అవకాశం కల్పించటం గమనిస్తే మహిళల పట్ల చంద్రబాబుకు ఉన్న గుర్తింపుకు నిదర్శనం అన్నారు. ఎంఎల్ఏ మాతృమూర్తి బొజ్జల బృందమ్మ మహిళలతో కలసి శ్రీకాళహస్తి నుంచి తొండమాన్‌పురంలోని శ్రీదేవి, భూదేవి సమేత వెంకటేశ్వరస్వామి ఆలయానికి పయనించారు. నియోజకవర్గంలో ఏ సమస్య వచ్చినా ఎంఎల్ఏకు ఫోన్ చేస్తే పరిష్కరి స్తామన్నారు. శ్రీకాళహస్తిలో రౌడీయిజం,గుండాయిజం రూపు మాపుటకు గంజాయి బ్యాచ్‌ను అదుపులో పెట్టడంలో విజయం సాధించారని బృందమ్మ అన్నారు. ఈ కార్యక్రమాల్లో ఆర్‌డిఓ భానుప్రకాష్‌రెడ్డి, డిపో మేనేజర్ మునిచందు, స్థానిక తెలుగుదేశం నాయకులు పాల్గొన్నారు.

## భవిష్యత్తు ఐఐటి విద్యార్థులదే!



శ్రీకాళహస్తి,ఆగస్టు 15 ప్రభాతవార్త: భవిష్యత్తు ఐఐటి విద్యార్థులదే అని ఏర్పేడు ఐఐటి డైరెక్టర్ ప్రొఫేసర్ కెఎన్ సత్యనారాయణ అన్నారు. శుక్రవారం ఐఐటి క్యాంపస్‌లో 79వ స్వాతంత్ర్య దినోత్సవం వేడుకలను నిర్వహించారు. ఈ కార్యక్రమాలకు ముఖ్యఅతిధిగా డైరెక్టర్ సత్యనా రాయణ జాతీయజెండాను ఆవిష్కరించారు. ఈ సందర్భంగా విద్యార్థులకు దిశ దెశ నిర్దేశం చేస్తూ మన స్వాతంత్ర్యం కోసం ఎందరో మహాను భావులు తమ ప్రాణాలను సైతం తృణప్రాయంగా విడిచారన్నారు. ఈ సందర్భంగా 2025 బ్యాచ్ విద్యార్థులకు స్వాగతం పలికారు.ఐఐటిలో చేపడుతున్న అభివృద్దిని వివరించారు.

## ఐసర్‌లో స్వాతంత్ర్యదినోత్సవ వేడుకలు



శ్రీకాళహస్తి,ఆగస్టు 15 ప్రభాతవార్త:తిరుపతి ఐసర్‌లో శుక్రవారం 79వ స్వాతంత్ర్యదినోత్సవ వేడుకలను ఆధ్యాపకులు, విద్యార్థులు అనందోత్సాహ లతో జరుపుకున్నారు. ఇదో పండగలా నిర్వహించారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన సభలో డైరెక్టర్ శాంతను భట్టాచార్య మాట్లాడుతూ వికసిత్‌భారత్ 2047 కోసం అందరం కృషి చేయాలని విద్యార్థులకు పిలుపు నిచ్చారు. నేడు చూస్తుంటే ఆవరణ త్రివర్ణపతాక కాంతులతో ఆవరణం అందంగా అలంకరించిన సిబ్బంది,విద్యార్థులనుఅ భినందించారు. త్యాగధనుల ప్రాణ త్యాగాలను వివరించారు. సీనియర్ అధికారి కెప్టినెంట్ కమాండర్ కుమార్ హిమన్షు శేఖర్, సిఎంఏ రమేష్ దమార్లలు హింది, తెలుగు, భాషల్లో విద్యార్థుల నుద్దేశించి మాట్లాడారు. కాంపస్ మత్తుపదార్ధాలు లేని వాతావరణాన్ని కొనసాగించేందుకు ప్రతిజ్ఞ చేయించారు.ఈ కార్యక్రమాలను రిజిస్ట్రార్ ఇంద్రప్రీత్ సింగ్ కోహ్లి అధికారులు పాల్గొన్నారు.

## ఉద్యోగులకు అవార్డులు



టిటిడిలో భక్తులకు ఇతోధిక సేవలందించడమేగాక క్రీడాపోటీల్లోనూ ప్రతిభ కనబరచిన ఉద్యోగులకు తగిన అవార్డులు అందజేశారు. టిటిడి ఛైర్మన్ బిఆర్‌నాయుడు, టిటిడి ఈఓ శ్యామలరావు, అదనపు ఈఓ చిరుమామిళ్ళ వెంకయ్యచౌదరి ఉద్యోగులకు నగదును అందించారు. ప్రభాతవార్త-తిరుపతి

## త్వరలో ఏఐతో శ్రీవారి దర్శనం -టిటిడి ఛైర్మన్ నాయుడు

తిరుమల,ఆగస్ట్ 15ప్రభాతవార్తప్రతినిధి: భక్తులకు మరింత త్వరగా సులభంగా శ్రీవారి దర్శనం చేయించేందుకు ఏఐ అమలుచేస్తామని టిటిడి ఛైర్మన్ బిఆర్‌నాయుడు వెల్లడించారు. స్వాతంత్ర్య దినోత్సవం సందర్భంగా శుక్రవారం ఉదయం తిరుమలలోని ఛైర్మన్ క్యాంపు కార్యాలయంలో జాతీయజెండాను ఆయన ఆవిష్కరించారు.

## సికె బాబు ఇంటికి మంత్రి సత్యకుమార్ యాదవ్



చిత్తూరు, మే 15 ప్రభాతవార్త: చిత్తూరు మాజీ ఎమ్మెల్యే, సీనియర్ తెలుగుదేశం నాయకులు సికె బాబు నివాసానికి శుక్ర వారం రాష్ట్ర ఆరోగ్య, కుటుంబ సంక్షేమ, వైద్యవిద్య శాఖ మంత్రి సత్యకుమార్ యాదవ్ వెళ్ళి ముచ్చటించారు. జిల్లా పోలీసు శిక్షణా మైదానంలో జరిగిన 79వ స్వాతంత్ర్య దినోత్సవ వేడుకల్లో పాల్గొన డానికి మంత్రి సత్యకుమార్ యాదవ్ చిత్తూరు వచ్చారు. స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలు ముగిసిన అనంతరం మంత్రి సత్యకుమార్ యాదవ్ కట్టమంచిలోని మాజీ ఎమ్మెల్యే సికె బాబు నివాసానికి చేరుకున్నారు. సికె బాబు నివాసం వద్దకు వెళ్ళిన మంత్రి సత్యకుమార్ యాదవ్‌కు మాజీ ఎమ్మెల్యే సికె బాబు, ఆయన సతీమణి సికె లావణ్యబాబు పుష్పగుచ్ఛం అందించి స్వాగతం పలికారు. ఆపై మంత్రి ఇంట్లోకి వెళ్ళి కొద్దిసేపు సికె బాబుతో కలిసి మాట్లాడారు.

## స్వాతంత్ర యోధుల త్యాగాలు చిరస్మరణీయం: విజయ్‌బాబు



పుత్తూరు, ఆగస్టు 15 ప్రభాతవార్త : బ్రిటీష్ బానిస సంకెళ్ల నుంచి విముక్తి కోసం పోరాడిన స్వాతంత్ర సమరయోధుల త్యాగాలు దేశ ప్రజలకు చిరస్మరణీయంమని తెలుగుదేశం పార్టీ రాష్ట్ర కార్యనిర్వాహక కార్యదర్శి పోతుగుంట విజయ్‌బాబు అన్నారు. పుత్తూరు మునిసిపాలిటీలోని చర్చ్ కాంపౌండ్‌లో శుక్రవారం బధిరుల ఆధ్వర్యంలో జరిగిన 79వ స్వాతంత్ర దినోత్సవ వేడుకల్లో ఆయన పాల్గొని జాతీయ జెండా ఎగురవేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రజలంతా ఐక్యంగా వుండి దేశాభివృద్ధికి పాటుపడాలని పిలుపునిచ్చారు. కార్యక్రమంలో టిడిపి నాయకులు ధనపాల్, మధుసూధనరాజు, జలకం నవీన్, కిషోర్ రెడ్డి, గాలి పాండురంగయ్య, పోతుగుంట రమేష్ తదితరులు పాల్గొన్నారు.

## రోగులకు దుప్పట్లు, చీరలు పంపిణీ

తిరుపతి హెల్త్, ఆగస్టు 15 ప్రభాతవార్త : సిటీ చాంబర్ ఆధ్వర్యంలో శుక్రవారం రుయా ఆస్పత్రిలోని రోగులకు దుప్పట్లు, చీరలను తుడా ఛైర్మన్ డాలర్ దివాకర్‌రెడ్డి అందజేశారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా డాలర్ దివాకర్‌రెడ్డితో పాటు శ్రీ బాలాజీ జ్యువెలర్స్ అండ్ జెమ్స్ అధినేత, ఏపీ రాష్ట్ర గోల్డ్ అండ్ సిల్వర్ మర్చంట్స్ అసోసియేషన్ అధ్యక్షులు, చాంబర్ ఆఫ్ కామర్స్, లైన్స్ క్లబ్ ఉపాధ్యక్షులు కె.వి సత్యనారాయణ హాజరై రోగులకు దుప్పట్లు, చీరలు పంపిణీ చేసి సిటీ చాంబర్ అధ్యక్షులు అయూబ్‌ఖాన్ చేస్తున్న సేవా కార్యక్రమాలను అభినందించారు.



## విద్యార్థుల్లో ఉద్యమ స్ఫూర్తి అవసరం

**- తిరుపతి పార్లమెంట్ బిసి సెల్ కార్యవర్గ సభ్యులు పాడి వెంకటసుబ్బయ్య యాదవ్**

ఓజిలి, ఆగస్టు 15, ప్రభాతవార్త ప్రతి విద్యార్థి స్వాతంత్ర ఉద్యమ చరిత్ర పట్ల పూర్తిస్థాయి అవగాహన కలిగి ఉండాలని విద్యార్థులు చదువుతో పాటు సామాజిక స్పృహ కలిగి ఉండాలని తిరుపతి పార్లమెంట్ బిసి సెల్ కార్యవర్గ సభ్యులు పాడి వెంకటసుబ్బయ్య యాదవ్ పేర్కొన్నారు. ఓజిలి మండల కేంద్రం లోని హైస్కూల్లో స్వాతంత్ర దినోత్సవ వేడుకలు ఘనంగా నిర్వహించారు.

శ్రీ సుబ్రమణ్యా స్వామి దేవస్థానము
రామగిరి గ్రామం, పిచ్చాటూరు మండలం, తిరుపతి జిల్లా (ఆం.ప్ర)
60వ సంవత్సరము ఆడికృత్తిక తెప్పోత్సవ ఆహ్వానం
శ్రీముత్తుకుమారస్వామి అనే శ్రీ సుబ్రమణ్యస్వామి వారికి ఆడికృత్తిక 15.08.25 నుండి 17.08.25 వరకు అభిషేక పూజలు, రాత్రి తెప్పోత్సవము జరుగును.
16.08.25 శనివారం ఆడికృత్తిక : అభిషేకములు,
ఆడికృత్తిక తెప్పోత్సవముఉ॥9గం.లనుండి 10.00గం.ల వరకు అభిషేకము
రాత్రి 7.00గం.ల నుండి 8.00గం.ల వరకు తెప్పోత్సవము
17.08.25 ఆదివారం : రోహిణి నక్షత్రాభిషేకములు, రోహిణి తెప్పోత్సవము
పై కార్యక్రమంలో భక్తులెల్లరూ పాల్గొని శ్రీస్వామి వారి కృపక పాత్రులు కాగలని కోరుతున్నాము.
ఆలయ అభివృద్దిపనులకు గాను విరాళము ఇచ్చు దాతలు రూ. 25,116/-లు ఆపైన ఇచ్చిన వారి పేర్లు శిలాఫలకముపై వేయబడును. డిమాండుడ్రాఫ్టులు, చెక్కులు కార్యనిర్వహణాధికారి, శ్రీసుబ్రమణ్యస్వామి దేవస్థానము, రామగిరి వారిపై చెల్లించవచ్చును.
ఇట్లు : ఎం.హేమాచంద్ర రావు, బి.ఏ - కార్యనిర్వహణాకారి, రామగిరి

శ్రీశ్రీశ్రీ వళ్ళిదేవసేన సమేత శ్రీ సుబ్రమణ్యస్వామి వారి ఆలయం, కార్వేటినగరం
14-09-25 నుండి 18-08-25 సోమవారం వారకు ఆడికృత్తిక బ్రహ్మోత్సవ కార్యక్రములు
శ్రీశ్రీశ్రీ వళ్ళి దేవసేన సమేత శ్రీ సుబ్రమణ్యస్వామి వారి ఆడికృత్తిక మహోత్సవం, కావడి చెల్లింపు, గ్రామోత్సం మరియు తెపోత్సవం వైభవంగా జరుగును.
3 రోజులు గ్రామోత్సవ ఉభయదారులు
16.08.25 శనివారం- పద్మసరస్సు గిరిజన కులస్థులు
17.08.25 ఆదివారం - తూర్పు శివాలయం గిరిజన కులస్థులు
18.08.25 సోమవారం - చిన్నతోపు గిరిజన కులస్థులు
పై కార్యక్రమాల్లో భక్తులందరూ పాల్గొని శ్రీస్వామి వారి కృపకు పాత్రులు కాగలరని కోరుతున్నాము.
ఎం.కృష్ణానాయక్, కార్యనిర్వహణాధికారి, కార్వేటినగరం